నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-వరంగల్

దేశాయిపేట చిన్నవడ్డేపల్లి చెరువు ఎఫ్‌టీఎల్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై జిల్లా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ పి.ప్రావీణ్య, ఇతర ప్రభుత్వ అధికారులపై జన్ను నూతన్‌బాబు ఫిర్యాదు చేశారు. వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 12వ డివిజన్ దేశాయిపేట్ చిన్నవడ్డెపల్లి చెరువు ఎఫ్‌టిఎల్ భూమిలో కొందరు అక్రమనిర్మాణాలు చేస్తున్నారని, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో, వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వెళ్లి కలెక్టర్ కు చాలా సార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ వరంగల్ జిల్లా కలెక్టర్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌లు, సంబంధిత ప్రభుత్వం అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేనందున ఏడుగురు సంబంధిత అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నూతన బాబు కోరారు. అదేవిధంగా చిన్న వడ్డే పల్లి చెరువుకు సమీపంలో ఉన్న సర్వే నంబర్ 302లో నూతన బాబు తండ్రి జన్ను సం జీవకు 17 గుంటల భూమివాటను ప్రభుత్వం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి తీసుకున్నారని, ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం ఇప్పటి వరకు తమకు చెల్లించలేదని, తమకు తగిన న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపాం

కలెక్టర్‌కు క్షమాపణ చెప్పాలి : తహశీల్దార్

జిల్లా కలెక్టర్‌పై దేశాయిపేట, చిన్నవడ్డేపల్లి ప్రాంతానికి చెందిన జన్ను నూతన్‌బాబు ఇంతేజార్ గంజ్ పోలీస్‌స్టేషన్లో చేసిన ఫిర్యాదును తక్షణమే వెనక్కి తీసుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్ డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 302లో నెలకొన్న సమస్య పూర్తిగా సివిల్ అంశం అని, ఏదైనా తనకు ఇబ్బంది ఉంటే కోర్టులో తేల్చుకోవాలని సూచించారు.



కాంగ్రెస్ పార్టీలోకి వరంగల్ నగర మేయర్



- ఉమ్మడి వరంగల్‌లో మారుతున్న సమీకరణలు
- తెరవెనుక ఉన్నదెవరూ...?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి చేరిక ఖాయమవడం వెనుక ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క చక్రం తిప్పినట్లు పార్టీవర్గాల్లో చర్చ జరుగుతుంది. తాజాగా మంత్రి కొండా సురేఖ నియోజకవర్గం వరంగల్ తూర్పు నుండి 13 మంది బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడంతో జిల్లాలో రాజకీయ సమీకరణలు అత్యంత వేగంగా మారుతున్నాయి. మేయర్ సుధారాణిని ఆ పదవి నుండి దింపడానికి ఏకమై కాంగ్రెస్‌లోకి మారిన బీఆర్‌ఎస్ కార్పొరేటర్లకు తాజా పరిణామాలు మింగుడు పడడం లేదు. ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం మేయర్, కార్పొరేటర్ల మధ్య ఎలా సయోధ్య కుదురిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోఇద్దరూ మహిళా మంత్రులే వుండగా సీతక్కతోపాటు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండా సురేఖ మరొకరు. 'కొండా'కు సంబంధం లేకుండానే మేయర్ గుండు సుధారాణి సీఎంను కలవడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో ముందుగానే పార్టీ నుండి పలువురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు వెళ్లినట్లు సైతం ప్రచారం జరుగుతుంది. ఈ తతంగం వెనుక మంత్రి సీతక్క పాత్ర వుందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం రాజకీయంగా ఉమ్మడి వరంగల్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బిఆర్‌ఎస్ పార్టీలో సీనియర్ నేతగా వుండి మేయర్‌గా ఎన్నికైన గుండు సుధారాణి తాజాగా సీఎంను కలవడంతో త్వరలోనే కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధమైందన్న ప్రచారం గుప్పుమంది. గత కొన్ని నెలలుగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలువురు బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు ఏకమై కాంగ్రెస్‌లోచేరి మేయర్ పదవి నుండి గుండు సుధారాణిని దింపాలని, ఇందుకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని పక్కా స్కెచ్‌తో కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. తాజాగా మరో 13 మంది బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు సైతం కాంగ్రెస్‌లో చేరారు. ఈ క్రమంలో ఆదివారం మేయర్ గుండు సుధారాణి సీఎంను కలవడంతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కార్పొరేటర్లలో అంతర్మథనం మొదలైంది. సుధారాణి తన పదవిని కాపాడుకోవడానికే రంగం సిద్ధం చేసుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఇదిలావుంటే శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలువురు బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. దీంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారీగా రాజకీయ సమీకరణలు మారాయి.

ఆధిపత్య పోరు మొదలైందా..?

ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్గంలో ఇద్దరూ మహిళా మంత్రులే వుండగా, ఎవరి పరిధిలో వారే ఇప్పటి వరకు పనిచేసుకుంటున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సీనియర్ మంత్రిగా వున్నారు. ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇప్పటి వరకు తనపరిధిలోనే తాను పనిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. తాజాగా బిఆర్‌ఎస్‌కు చెందిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి సీఎంను కలవడం చర్చకు దారి తీసింది. 'కొండా' దంపతులకు మేయర్ సుధారాణిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి ఇష్టపడడం లేదని ప్రచారం జరుగుతుంది. ఇలాంటి స్థితిలో మేయర్ సీఎంను నేరుగా కలిసే అవకాశం రావడంతో వరంగల్ తూర్పు నియోజక వర్గంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పరిణామాలపై ఆసక్తికరమైన చర్చ సాగుతుంది. మంత్రి సీతక్క ఇప్పటి వరకు ఎలాంటి వివాదాలకు ఆస్కారమివ్వకుండా ముందుకు సాగుతుంది. టిడిపిలో సీతక్క, సుధారాణి ఇద్దరూ కలిసి పనిచేయడం, వారి మధ్య వున్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో ఈ తతంగం వెనుక మంత్రి సీతక్క చక్రం తిప్పిందన్న చర్చ మొ దలైంది.

ఇది వాస్తవమా ? కాదా ? అనేది పక్కన పెడితే, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖకు సమాచారం ఇవ్వ కుండానే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మేయర్ సుధారాణిని సీఎం రేవంత్‌రెడ్డికి కలిపిస్తారా ? అన్న సందేహాలు సైతం వున్నాయి.

అంతా అధిష్టానం సంకేతాలతోనే..

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న పరిణామాలన్నీ పార్టీ అధిష్టానం, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల ఆదేశాలు, సంకేతాలతోనే జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మేయర్, సీఎంను కలుస్తున్న నేపథ్యంలో ముందుగానే 4 నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు తగు సూచనలు చేశారన్న చర్చ అత్యంత గోప్యంగా జరుగుతుంది. ఏదేమైనా రెండు, మూడు రోజుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరిన్ని కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం వెనుక తిరుగులేని మెజార్టీ సాధించే ఉద్దేశంతోనే పార్టీ పావులు కదుపుతున్నట్లు సమాచారం.

తాగునీటి ఎద్దడిరాకుండ చర్యలు చేపట్టాలి

- వరంగల్ అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాకడే
- మున్సిపల్ బడ్జెట్ రూ.53.75 కోట్లకు కౌన్సిల్ ఆమోదం



నవతెలంగాణ-నర్సంపేట

వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్య రాకుండా తగు చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే అన్నారు. సోమవారం చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ అధ్యక్షతన నిర్వహించిన 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశంలో ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో మిషన్ భగీరథ పైప్‌లైన్, ట్యాంకు నిర్మాణ పనులను యుద్ధప్రాదిపదకన చేపట్టి ఇంటింటా కుళాయి నీటిని సరఫరా చేయాలన్నారు. ఇందుకోసం ఇంజనీరింగ్ అధికారులు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులను నిరంతరం చేపట్టాలన్నారు. బడ్జెట్‌లో కేటాయింపులకు అనుగుణంగా అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్ మున్సిపల్‌లోని వివిధ విభాగాలకు బడ్జెట్‌లో కేటాయింపులను ప్రస్తావించారు. ఆదాయం రూ.53 కోట్ల 75 లక్షల రెండు వేలు, వ్యయం రూ.53 కోట్ల 73లక్షల పద్నాలుగు వేలు, మిగులు రూ.2లక్షలుగా కేటాస్తున్నట్లు తెలిపారు.ఈ బడ్జెట్‌ను సమావేశానికి 24 మంది కౌన్సిలర్‌లకు 10 మంది కౌన్సిలర్‌లు హాజరయ్యారు. ఈ బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు.

ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్‌లు రాయిడి కీర్తి, ఎండీ.పాషా, ఎలకంటి విజయ్‌కుమార్, ఓర్సు అంజలి, బత్తిని రాజేందర్, పెండెం లక్ష్మీ ములుక వినోద, వేముల సాంబయ్య, దార్ల రమాదేవి కో-ఆప్షన్ సభ్యులు నాయిని సునిత,పరికి జ్యోతి మున్సిపల్ ఈఈ పీ.రాజ్ కుమార్, డీఈ రవీందర్, ఏఈ శాంతి స్వరూప్, జెఏవో ఏ.రజనీ, శానిటర్ ఇన్స్‌స్పెక్టర్ నాగరాజు, ఐసీ మేనేజర్ ఎస్.శేఖర్ పాల్గొన్నారు.

అనుమతి లేని భవన నిర్మాణాలను తొలగించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధిలోని హనుమకొండ నగరంలో పలు డివిజన్లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ కి వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే విధంగా కొంతమంది అనుమతి పొందకుండానే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, అనేక సార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం చేపట్టడం లేదని అక్రమ దారులకు వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నా రని, కండ్ల ముందే ఇన్ని జరుగుతున్నా అధికారులు మాత్రం ఎందుకు స్పందించడం లేదన్నారు. హనుమకొండ నగరంలో అక్రమ కట్టడాలు జరుగుతుంటే ప్రతి సారి ఫిర్యాదులు చేస్తుంటే అధికారులు స్పందించకపోవడంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.

ప్రజాపాలన సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


నవతెలంగాణ-ఖానాపురం

ప్రజాపాలన సేవకేంద్రాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భారతి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రజా పాలన సేవా కేంద్రాలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకొని వారు, తప్పుగా సవరించిన దరఖాస్తులను సరి చేయుటకు ప్రజాపాలన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. జిల్లా నుండి ప్రతి మండలానికి ప్రత్యేక లాగిన్లు అందించి, లాగిన్‌లో దరఖాస్తులను సరి చేయుటకు అవకాశం అందించినట్లు తెలిపారు. సుమారు 30 మంది లబ్ధిదారులు సమావేశంలో పాల్గొని దరఖాస్తులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పసరగొండ రవి, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ప్రజాపాలన కంప్యూటర్ ఆపరేటర్ గుణశ్రీ, ఆఫీస్ సబార్డినేట్స్ చంద్రమౌళి, రమేష్ తదితర దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ప్రజా పాలనా సేవా కేంద్రం ప్రారంభం

పర్వతగిరి : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఎంపీఓ పాక శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రజా పాలనా కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోకుండా ఉన్నవారు గ్యాస్ కనెక్షన్, విద్యుత్ మీటర్ కనెక్షన్ కు అలాగే ఆరు గ్యారెంటీ పథకాల లబ్ధి కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అమలు దరఖాస్తులు చేసుకున్న వారు ఏమైనా తప్పులు దొర్లినాయని భావిస్తే వారు కూడా ఈ సెంటర్లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ సెంటర్ ఉదయము 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రభుత్వ సెలవులు మినహా అన్ని రోజులలో తెరిచి ఉండునట్లు ఆయన తెలిపారు.

మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ



నవతెలంగాణ-పరకాల

సైబర్ క్రైమ్ డిజిటల్ మోసాల పట్ల వయోవద్ధులు అప్రమత్తంగా ఉండాలని సిఐ రవిరాజా అన్నారు. .సోమవారం పట్టణంలోని స్థానిక అమరవీరుల స్మారక భవనంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేపాల నరసింహారావు అధ్యక్షతన సైబర్ క్రైమ్ డిజిటల్ మోసాల పై హెల్ప్ ఏజ్ ఇండియా సహకారంతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా సిఐ రవి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో వద్ధులు, మహిళలు ,పిల్లలు డిజిటల్ సెల్ ఫోన్లకు ఎక్కువ అలవాటై వాడుతుండడంతో ఆధార్ నంబర్ బ్యాంకు ఖాతాకు సంబంధించిన లింక్ ఉండడంతో సైబర్ నేరగాళ్ల వలలో పడి సమాచారం ఇవ్వడంతో లక్షలాది రూపాలు కొల్లగొట్టుకు పోతున్నారని అందుకు ఎంతైనా అప్రమత్తతో చాలా అవసరం అన్నారు. అనంతరం వయో వద్ధులకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఏజ్ ఇండియా అధికారి శ్యాం కుమార్, సిడిపిఓ భాగ్యలక్ష్మి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు యుగంధర్, ప్రభాకర్ రెడ్డి, సమ్మయ్య, కైలాసం, రాఘవరెడ్డి, రామదాసు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కొనసాగింపునకు స్మార్ట్‌సిటీ బోర్డు ఆమోదం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 13 అభివృద్ధి పనుల కొనసాగింపునకు స్మార్ట్‌సిటీ బోర్డు అనుమతి మంజూరు చేసిందని అధికారులు తెలిపారు. సోమవారం వర్చువల్‌విధానంలో నిర్వహించిన 26వ స్మార్ట్‌సిటీ బోర్డు సమావేశంలో హైదరాబాద్ నుండి జీడబ్ల్యూఎస్ సిసిఎల్ చైర్మన్, రాష్ట్ర ఎంయుఐడి సెక్రెటరీ దానకిషోర్, బోర్డ్ సభ్యులు సిడిఎంఎ దివ్య దేవరాజన్, ఆయా ప్రాంతాల నుండి నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జ్ కమిషనర్, జీడబ్ల్యు ఎస్‌సిసిఎల్, ఎండి, సిఈఓ ప్రావీణ్య, బోర్డ్ సభ్యులు కుడా విసి, జనగామ కలెక్టర్ షేక్ రిజవాన్ బాషా, హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జ్ కమిషనర్, జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్‌సిఎండి మాట్లాడుతూ ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా గత ఏజెండాలో ఆమోదం పొంది కొనసాగుతున్న బయోమైనింగ్, స్మార్ట్ సిటీ ఫేజ్-1,2 పనులు, నాలాల పునరుద్ధరణ, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, దసరారోడ్డు, గవిచర్ల రోడ్డు, వడ్డేపల్లి బండ్, భద్రకాళి బండ్,ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ సి సి సి) తదితర 13 పనులను గడువును జూన్-2024 వరకు పొ డిగిస్తూ బోర్డ్ ఆమోదించిందని, స్మార్ట్ సిటీ జీడబ్ల్యు ఎస్‌సిసిఎల్ ఎండి పరిధిలో మంజూరు చేసిన 12 అదనపు అభివృద్ధి పనుల కొనసాగింపునకు స్మార్ట్ సిటీబోర్డ్ ధృవీకరించిందని మేనేజింగ్ డైరెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

అదేవిధంగా జీడబ్ల్యు ఎస్‌సిసిఎల్ ద్వారా గతంలో మంజూరు చేసి 5 అభివృద్ధి పనుల స్థానంలో ఇతర అభివృద్ధి పనులు ప్రతి పాదించిన నేపథ్యంలో ఆ ఐదు అభివృద్ధి పనుల అనుమతులు రద్దుకు ప్రతిపాదించగా బోర్డ్ ఈ పనులను రద్దు చేసింది. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని బోర్డు సభ్యులకు ఎండి వివరించారు.ఈ వర్చువల్ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈ ఈ భీమ్ రావు, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై స్వీకరించిన దరఖాస్తు లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచే యాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలనుబట్టి వారికి మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాదు ముఖ్యమంత్రి పేషి ప్రజావాణిలో జిల్లాకు చెందిన అర్జీలు సంబంధిత శాఖల అధికా రులకు ఆన్లైన్ లో పంపించడం జరిగిందని, వాటిని పరిశీలించి పరిష్కరించి నివేదికలు సమర్పించాలని అదనపు కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు .నేటి ప్రజావాణిలో మొత్తం 148 దర ఖాస్తులు స్వీకరించడం జరిగింది. వాటి వివరా లు,రెవెన్యూ శాఖకు సంబంధించి 114, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు-4 , డిసిఎస్ఓ 2, డిపిఓ-3, డిఆర్డిఏ-2, డియంహెచ్ఓ-4, ఉపాధి కల్ప న కార్యాలయాలకు- 2, లీడ్‌బ్యాంక్ -2, డిడబ్లుఓ -3, పొల్యూషన్ 1, జిల్లా మార్కెటింగ్ 1, ఏడి హ్యాండ్లుమ్స్ 2, ఏడీసర్వేలాండ్ 2, ఎస్సీ కా ర్పొరేషన్ 1, జిల్లా పశు సంవర్ధక శాఖ 2, వీసీ కూడా1,జిల్లా విద్యా శాఖ 3 వినతులను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో నర్సంపేట ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ప్రజావాణిలో 76 వినతుల స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమ వారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కమీ షనర్ అనిసుర్ రషీద్, ఉన్నతాధికారులు హాజరై 76 వినతులను స్వీకరించి ఆయా విభాగాల అధికా రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యా దుల వివరా లు విభాగాల వారిగా 16 ఇంజనీ రింగ్, 6 హెల్త్, సానిటేషన్, 14 ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ), 40 టౌ న్‌ప్లానింగ్ ఉన్నాయి. కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, ఎస్ఈ కృష్ణారావు, సీ ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, శంకర్ లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కష్టారెడ్డి, డీసీపీ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్యాతండాలో విద్యుద్ఘాతంతో నలుగురు మృతి





నవతెలంగాణ-పర్వతగిరి

అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసేందుకు సిద్ధమవుతున్న మోత్యాతండాలో సోమవారం రాత్రి 9.30 గంటలకు విద్యుద్ఘాతంతో నలుగురు వ్యక్తులు మృత్యువాతపడడంతో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలంలోని రావూరు పరిధిలోని మోత్యాతండాలో మంగళవారం దుర్గమ్మ పండుగ నిర్వహించేందుకు గిరిజనులు, కులపెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసేందుకు యువత సిద్ధమవుతున్న క్రమంలో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మృతిచెందారు. బంధువుల ఇంటికి పండుగకు వచ్చిన రాయపర్తి మండలం జగన్నాథపల్లికి చెందిన గుగులోత్ దేవేందర్ (28) అక్కడికక్కడే మృతిచెందగా తొర్రూరు మండలంలోని జమస్థాన్‌పురంకు చెందిన సునీల్ (17), మోత్యా తండాకు చెందిన భూక్యా రవి (38), అనే ఇద్దరు వ్యక్తులు చికిత్సనిమిత్తం తరలించేందుకు యత్నిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు.

ఈ ప్రమాదంలో విద్యుత్ షాక్‌కు గురైన భూక్యా జస్వంత్ (15)ను వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఒకే కుటుంబానికి చెందిన తండ్రీ, కుమారుడు మృతితో ఆకుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. అప్పటి వరకు బంధుమిత్రులతో ఎంతో సందడిగా ఉన్న గిరిజన తండా విద్యుత్‌ద్ఘాతం ఘటనతో తీవ్రవిషాదంలో మునిగిపోయింది. బంధు వులు, కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

కేస్ట్ ఒలంపియాడ్‌లో బాలజ్యోతి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కాశిబుగ్గ

కేస్ట్ ఒలంపియాడ్ పరీక్షలో కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని బాలజ్యోతి హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి మాట్లాడుతూ కేస్ట్ ఒలంపియాడ్‌లో తమపాఠశాలకు చెందిన భార్గవ్, పూజిత్ మహేంద్ర, సాత్విక్, సిద్దార్థ, అఖిల్ లు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ముందు ముందు ఇలాంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తామన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను చక్రపాణి అభినందించి షీల్డ్‌లు బహుకరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవిక, ఉపాధ్యాయులు అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతుడికి ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల మధుకర్ రెడ్డి తనయుడు అరవింద్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి నివాళులు అర్పించారు. పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, రామానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండిశివకుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కోల్లి వెంకట సుబ్బారెడ్డి, కుమార్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రవి, మాదాటి శ్రీనివాస్, భూర్గు నరేష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు అనుమతి ఇవ్వండి : ప్రజా సంఘాలు



నవతెలంగాణ-సుబేదారి

ప్రజాయుద్ధనౌఖ గద్దర్ విగ్రహాన్ని హన్మకొండలోని అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరుతూ గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ నాయకులు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డా.జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాజీపేట, హన్మకొండ, వరంగల్ పట్టణాలలోని యాభైకి పైగా సంఘాలు, సంస్థలతో అనేక సమావేశాలు నిర్వహించామని, హన్మకొండలోని అంబేద్కర్ చౌరాస్తాలో గద్దర్ విగ్రహం పెట్టాలని ఏకాభిప్రాయంతో తీర్మానం చేశారని కలెక్టర్ కు వివరించారు. ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన గొప్ప వాగ్గేయకారుడు గద్దర్ వరంగల్ ఆర్ఈసీలో బిటెక్ చదివాడని, ప్రజల కోసం ఎన్నో పాటలు రాసి ఆలాపించాడని, తెలంగాణ ఉద్యమాన్ని నడిపి రాష్ట్రం సాధించిన నాయకుడు అని ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కోండ్ర నర్సింగరావు అన్నారు. గద్దర్ విగ్రహం పెట్టుకోవడం వల్ల హన్మకొండకు గౌరవం వస్తుంది అని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు అన్నారు. దళితగిరిజన వర్గాల విముక్తి కోసం పనిచేసిన గద్దర్ స్మారకంగా విగ్రహం పెట్టటానికి జిల్లా అధికారగణం తోడ్పాటు నందించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. ఆ తర్వాత గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జీ కమీషనర్ గా వున్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు మరో వినతిపత్రం సమర్పించారు. ఇద్దరు కలెక్టర్లు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు గోవర్దన్, విసికె పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, విగ్రహ కమిటీ ట్రెజరర్ చింతం ప్రవీణ్, టీచర్స్ నాయకులు కొమ్ముల బాబు, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, గద్దర్ సాంబయ్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాసి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి మౌలిక సదుపాయాల ఏర్పాటు



నవతెలంగాణ-పరకాల

పరకాల మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధికి మౌలిక సదుపాయాల వనరుల ఏర్పాటు ఎంతో అవసర మని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు .సోమవారం పట్టణంలోని స్థానిక నూతన మున్సిపాలిటీ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక వైస్‌చైర్మన్ రేగూరి జయపాల్ రెడ్డి అధ్యక్షతన 2024-25 సంవత్సర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధికి ఆదాయ వనరుల కల్పనతోపాటు పట్టణ అభివృద్ధికి కృషి చేసేలా అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు బాధ్యత తో పనిచేసి ఆదాయాన్ని సమకూర్చాలని మున్సిపాలిటీకి రావలసిన వివిధరకాల పనులను వసూలు చేస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చిన ఆదాయంతో పట్టణాభివృద్ధి ఎంతో విస్తృతంగా అభివృద్ధి చెందుతుందని అందుకు పాలకులు, అధికారుల సహాయ సహకారాలు ప్రజలతో మమేకం కావాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నరసింహ వార్షికబడ్జెట్ ప్రవేశపెట్టి ఏయే రంగానికి ఎంత కేటాయించాలో నిర్ధారించి తెలపడంతో అందుకు స్థానిక కౌన్సిలర్లు అంగీకారం తెలిపి ఆమోదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.39.31,42,000 అంచనాతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా 31 మార్చి 2025 నాటికి రూ.38,79,41,000 అంచనా ఖర్చులు పోగా మిగులు బడ్జెట్ రూ.52.01 లక్షల్లో మిగులు బడ్జెట్ ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఏఈ వంశీ ,స్థానిక కౌన్సిలర్లు సంపత్, స్రవంతి ,రమ్యకృష్ణ ,రజిని, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, రాము, భద్రయ్య, ఆర్పి జయంతి లాల్, పూర్ణాచారి, కో - ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలి

- వరంగల్ ట్రై సిటీ క్రిస్టియన్స్ ఫెలోషిప్



నవతెలంగాణ-హన్మకొండ

ఎన్నోయేండ్ల నుంచి దళిత క్రిస్టియన్ సమాజానికి అందరికి అందుబాటులో ఉంటు కష్ట సుఖలాల్లో పలుపంచుకుంటు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం సేవ చేస్తున్న సేయింట్ పాల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సునీత -అనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, పేదల డాక్టర్‌గా వరంగల్ జిల్లాకు సూపరిచితులు రామ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు నిరంతరం సేవచేస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వీరిలో ఎవరికైన ఒకరికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిం చాల్సిందిగా వరంగల్ ట్రై సిటి క్రిస్టియన్ ఫెలోషిప్ డిమాండ్ చేసింది. సోమవారం వరంగల్ ప్రెస్‌క్లబ్ వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యంత భారీ మెజార్టీతో కాంగ్రెస్ ను గెలిపించి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవ డాక్టర్ డి.ఐసక్ అధ్యక్షులు బిషప్, జాన్ మార్కెండేయ్ చైర్మన్, రెవ డాక్టర్ ఎం.జోసెఫ్ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానుయేల్, ఆర్గనైసింగ్ జాయింట్ సెక్రటరీ లాజరస్, ఈసీ మెంబర్ పాస్టర్ వినయ్, యూత్ డైరెక్టర్ పాస్టర్ సంతోష్,పాస్టర్ రంజిత్, జన్ను దేవానందం, జగన్ గౌడ్ సామజిక వేత్త తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రేతలకు రిమాండ్



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన వేల్పుల గణేష్, గీసుగొండ మండలం నంద నాయక్ తాండా కు చెందిన భూక్య రాము గుడుంబా విక్రయిస్తూ సోమవారం ఆత్మకూరు పోలీసులకు పట్టుబడ్డారు. వీరివద్దా ఉన్న 56 లీటర్ల గుడుంబా ను సీజ్ చేశారు. ఇరువురిపై కేసు నమోదు చేసి సోమవారం పరకాల కోర్టులో హాజరు పరచగా ఇరువురికి కోర్టు 18రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ ఆర్.సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి కౌన్సిలింగ్

మండల కేంద్రంతో పాటు అక్కంపేట, పెద్దాపూర్ గ్రామాలలో గుడుంబా అమ్ముతున్న వారందరినీ సోమవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి సీఐ సంతోష్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గుడుంబా అమ్మకాలు జరుపుతూ చట్ట వ్యతిరేకంగా పనులు చేస్తూ పట్టుబడిన వారిపై పిడి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాల్లో గుడుంబా విక్రయిస్తున్న వారంతా వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. కాదంటే వారిపై ఇకనుండి కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ రెడ్డి ఉన్నారు.

ఆర్టీసీలో లక్కీడ్రాప్ విజేతలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీ.సి. సజ్జనార్ ఆదేశానుసారం, అక్టోబర్ 18 నుండి అక్టోబర్30 ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన ప్రయాణికుల కొరకు టిఎస్ఆర్‌టిసి ఏర్పాటు చేసిన లక్కీ డ్రా సోమవారం వరంగల్ ఆర్ఎం ఆధ్వర్యంలో హనుమకొండ బస్టాండ్‌లో నిర్వహించారు. మహిళా కండక్టర్లు బస్టాండ్ లోని మహిళా ప్రయాణికులు ఇట్టి లక్కీ డ్రా లో ఐదుగురు పురుష ప్యాసింజర్ టికెట్లను ఐదుగురు మహిళా ప్యాసింజర్ టికెట్లను డ్రా తీయడం జరిగింది.డ్రా లో గెలుపొందిన విజేతల వివరాలు. లక్కీడ్రా మహిళా విజేతలు ఎస్.విజయలక్ష్మి, సిహెచ్.జయ, సోనియా, కోరే అస్మిక, లక్కీ డ్రా పురుష విజేతలు జె.రాజు, మోర మార్కండేయ, బి.వెంకన్న, ఈ.అనిల్, ఎస్.శ్రీనివాస్‌లు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ జె.శ్రీలత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆర్టీసీకి ప్రయాణీకులకు మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ తరపున ప్రయాణికులకు ఈలక్కీ డ్రా చిరుకానుక అని, ప్రయాణికులందరు మళ్లీ మళ్లీ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని సూచించడం జరిగింది.

ఈ లక్కీ డ్రా విజేతల కు ఒక్కొక్కరికి రూపాయలు రూ.9900లు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేషరాజు భానుకిరణ్, వరంగల్-1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు, ఆర్టీసీ సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, ఇతర ఆర్టీసీసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కడియం'తో కయ్యం - బీజేపీ తీర్థం పుచ్చుకోనున్న 'అరూరి'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బిఆర్ఎస్ సీనియర్ నేత, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కయ్యం నేపథ్యంలోనే బిజెపిలో చేరుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. వరంగల్ పార్లమెంటు బిఆర్ఎస్ టికెట్‌ను 'అరూరి' ఆశించారు. 'అరూరి' కలలకు 'కడియం' చెక్‌పెట్టి తన కూతురు డాక్టర్ కావ్యకు పార్టీ టికెట్ ఇప్పించుకుంటున్నట్లు పక్కా సమాచారంతో 'అరూరి' బిజెపిలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. దీంతో బీఆర్ఎస్ పెద్దలుఫోన్‌లో 'అరూరి'ని సంప్రదించినా స్పందించకపోవడం గమనార్హం. ఏదేమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. బీఆర్ఎస్ వరంగల్ జిల్లాఅధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీజేపీ తీర్థం పుచ్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకోవడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగామారింది. వర్ధన్నపేట నుండి రెండుసార్లు భారీమెజార్టీతో విజయం సాధించిన 'అరూరి'కి తన రాజకీయ గురువు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కయ్యం ఉత్పన్నం కావడం వల్లే బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన అరూరి రమేష్ పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ పార్ల మెంటు నియోజకవర్గం నుండి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనకుమార్తె డాక్టర్ కావ్యను రంగంలో దించాలని రంగంసిద్ధం చేశారు.



ఈ క్రమంలో డాక్టర్ కావ్య పార్టీలో పనిచేయకున్నప్పటికీ పార్టీ నేతలను విస్మరించి కావ్యకు పార్టీ టికెట్ ఇవ్వడం పట్ల 'అరూరి' తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో కడియం శ్రీహరి, అరూరి రమేష్‌ల మధ్య గురు శిష్యుల బంధం తెగిపోయిందని తెలుస్తుంది. ఈ క్రమంలోనే 'అరూరి' తన రాజకీయ భవితవ్యాన్ని కాపాడుకోవడానికి నిర్ణయం తీసుకోవడానికి తన అనుచరులతో మంతనాలు ప్రారంభించారు.

- **తెగిన గురుశిష్యుల బంధం**

'అరూరి'కి కమలనాథుల ఆఫర్..

బిజెపి కీలక నేతల నుండి అరూరి రమేష్‌కు బంపర్ ఆఫర్ లభించినట్లు తెలుస్తుంది. వరంగల్ పార్లమెంటు టికెట్‌నివ్వడంతోపాటు రాజకీయ భవిష్యత్తుకు హామినిచ్చినట్లు సమాచారం. కాంట్రాక్టు పనులుసైతం చేసే 'అరూరి'కు ఆర్థిక దర్యాప్తు సంస్థల నుండి కూడా ఎలాంటి ఇబ్బందులు రావని భావించడంతో బిజెపిలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు పార్టీవర్గాల్లో చర్చ జరుగుతుంది. బిజెపికి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి సరైన గట్టి అభ్యర్థిలేకపోవడంతో 'అరూరి'కి గాలం వేసినట్లు సమాచారం. ఏదేమైనా బీజేపీనేతల వ్యూహం ఫలించే అవకాశాలున్నట్లు తెలుస్తుంది.

ఫలించని బీఆర్ఎస్ నేతల సంప్రదింపులు

బిఆర్ఎస్ నాయకత్వంపై ఆగ్రహంతో వున్న బిఆర్ఎస్ వరంగల్‌జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వంలోని పలువురు కీలక నేతలు చర్చలు, సంప్రదింపులు జరిపినా ఫలితం రాలేదని సమాచారం. తొలుత 'కడియం'ను 'అరూరి'తో చర్చలు జరపాలని పార్టీ ఆదేశించినా, ఇందుకు 'కడియం' అంగీకరించలేదని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. దీంతో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను రంగంలోకి దించారు. అయినా సంప్రదింపులు ఫలప్రదం కాలేదు. దీంతో మాజీ సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్‌లకు సైతం 'అరూరి' స్పందించలేదని విశ్వసనీయంగా తెలిసింది. ఏదేమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలక బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్, బిజెపిలో చేరుతుండడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



నవతెలంగాణ-సుబేదారి

వేసవిలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్నీ గ్రామపంచాయతీలు, ఆవాసాల్లో తాగునీటి సరఫరా జరగాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మంచి నీటి సరఫరా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీపీవో, మిషన్ భగీరథ, డీఆర్డీవో, ఇతరశాఖల అధికారులతో తాగునీటి సరఫరా, మంచినీటి బావులు, చేతి పంపులు, ఇంట్రానెట్వర్క్ మరమ్మతులు, నియోజకవర్గాలకు సంబంధించిన ప్రతిపాదనలు, తదితర అంశాలపై సమావేశమయ్యారు. వీసీ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ తాగునీటి పైప్‌లైన్లు, మైనర్ లీకేజీ, మోటార్ల మరమ్మత్తులు చేయించాలన్నారు. వేసవికాలం దష్ట్యాగ్రామాల్లో తాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు తగినచర్యలు వెంటనే చేపట్టాలన్నారు. జీపీల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఈనెల 7 నుండి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పైప్‌లైన్లు, లీకేజీలు, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమావేశం నిర్వహించాలని, గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలన్నారు.తాగునీటి సరఫరాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి నీటిట్యాంక్‌లను పరిశుభ్రంగా ఉండే విధంగాచర్యలు చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, డీపీవో లక్ష్మి రమాకాంత్, డీఆర్డీవో నాగపద్మజ, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ సిఈ శ్రీనివాసరావు, ఎస్ఈ మల్లేశం, ఈఈ రామాంజనేయులు, డీఈలు జీవన్ ప్రకాష్, సునీత, శ్వేత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా





నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, అడి షనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డిఆర్ఓ వైవి.గణేష్, వివిధ సమస్యలపై వచ్చి న ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందినప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 207 దర ఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా పూనుకొని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, స్వామినాథన్ సిఫారసు ప్రకారం పార్లమెంట్‌లో చట్టం చేయాలని ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాధికగుప్తా ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌రెడ్డి హంసారెడ్డి, నీలరవీందర్, మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున, చీపురు ఒదయ్య జిల్లా కమిటీ సభ్యులు మొగిలి, శ్రీనివాసరావు, శేఖర్, పవని, సరితలు మాట్లాడుతూ రుణ విముక్తి బిల్లు పార్లమెంట్ లో చట్టం చేయాలి విద్యుత్తు సవరణ బిల్లును ఉపసహరించుకోవాలని, 50 ఏళ్లు పైబడిన రైతులకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని, రైతు ఉద్యమంలో మరణించిన వారికి రూ.25లక్షల పరిహారం అందించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రిఫ్రిజిరేటర్ రిపేర్ షాప్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-నయింనగర్

నయీమ్ నగర్లో అశ్విని రిఫ్రిజిరేటర్ రిపేర్ షాప్‌లో సోమవారం ఉదయం 10:30 ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడం వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే షాప్ యజమాని ప్రమాదాన్ని గుర్తించి సమాచారం ఇచ్చిన వెంటనే అగ్ని మాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అలాగే పక్కనే ఉన్నటువంటి బిల్డింగ్స్ కు మంటలు వ్యాపించకుడా తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సమరుగా 20 పాత రిఫ్రిజిరేటర్ లు వాషింగ్ మెషిన్ లు కాలిపోగా రూ.4.5 లక్షల ఆస్తి నష్టం జరిగింది. కాగా ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.

ట్యాంక్‌బండ్‌పై జయశంకర్ విగ్రహం పెట్టాలి

నవతెలంగాణ-హన్మకొండ


తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని హైదరాబాద్‌ట్యాంకుబండ్‌పై ప్రతిష్ఠించాలని సీఎం రేవంత్ రెడ్డికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్‌డాక్టర్ తిరునహరి శేషువిజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమానికి దశ దిశ చూపించి ఉద్యమానికి ఊపిరిలూదిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై పెట్టాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విగ్రహ ప్రతిష్టాపన విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల మైన నిర్ణయాన్ని ప్రకటించాలన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు ఉచిత వైద్య శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ప్రారంభించారు వద్దులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిషన్ రావు డాక్టర్ ఎండి తహర్ మసూద్ సిబ్బంది శివకుమార్ గంగాధర్ అరుణ్ కుమార్ నరసింహ చారి పోశాలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా మీసా మహేష్ శ్రీకాంత్ సాయి పాల్గొన్నారు.

కుట్రకేసులు, పోలీసు కూంబింగ్ వెంటనే నిలిపివేయాలి



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ అక్రమఅరెస్టులు కుట్రకేసులు, పోలీసు కూంబింగ్‌లాంటి చర్యలను వెం టనే నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేసింది. సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వంమాదిరిగా అక్రమ కేసులు బనాయిస్తుందని ఇటీవల జరిగిన పరిణామాలు విషాదంగా ఉన్నాయని ఆరోపించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గోపన్న, జిల్లా నాయకులు పుల్లన్న ఎస్‌కె.మదార్, కలకొండ సురేష్‌లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినతీరు, వారితో పాటు మొత్తం 24 మందిపై మోపిన పూసపల్లి కుట్రకేసును పరిశీలిస్తే రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని పోలీసు పాలనే అని రుజువైందని అన్నారు.

అశోక్, గోపన్నలు ఫిబ్రవరి 14న ఖమ్మంలో వైద్యం కోసం వచ్చి మదర్ సురేష్‌ల మోటార్ సైకిల్ పై బయ్యారం ప్రాంతానికి తిరిగి వెళ్ళిపోతుండగా ఖమ్మం పరిసరాలలో ముందస్తు సమాచారంతో రెండు జీపులు, ఒకకారులో వచ్చి మాటువేసి పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారని ఫిబ్రవరి 16 రాత్రి వీరితోపాటు పుల్లన్నను కూడా కలిపి ఇల్లందును ఆనుకుని ఉన్న పూసపల్లి అటవీప్రాంతంలో అరెస్టు చేసినట్లు కొత్తగూడెంలో చూపించారని అన్నారు. పుల్లన్నను అంతకుముందే 15వ తేదీని తన ఇంటి నుండి తీసుకువచ్చి తమ కస్టడీలోకి తీసుకొని విపరీతంగా కొట్టారని ఇల్లందు పొలిమేరలోని పూసపల్లి వద్ద ఈ ఐదుగురిని పట్టుకున్నట్లు వీరి వద్ద రివాల్వర్, కత్తులు, తూటాలు, జీలిటిన్ స్టిక్స్, వంట పాత్రలు దళం డ్రస్సులు దొరికినట్లుగా కట్టు కథలు వల్లి ప్రకటించారని అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు ఇచ్చిన రిమాండ్ రిపోర్టులో 24 మంది ఈ కేసులోఉన్నట్లుగా రాజద్రోహం (120 బీ) అక్రమంగా అరెస్టు చేసి అనేక సెక్షన్లు మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కన్నా ఎక్కువగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనేక కుట్ర కేసులను, కేంద్రంలో మోడీ ప్రభుత్వాల అ ప్రజాస్వామిక విధానాలను విధానాలను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న మోడీపై ఉద్యమించాలి



నవతెలంగాణ-హనుమకొండ

దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ కోరారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వామపక్షపార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తే నాటి యూపిఎ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. కానీ గతపదేళ్లుగా అధి కారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంచేస్తూ పథకాన్ని ఎత్తివేయటానికి అనేక కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. గడిచిన పదేళ్ల కాలంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి అత్యల్పంగా నిధులు కేటాయించడం, అంతే కాకుండా కూలీలకు పని ప్రదేశాలలో పనులను పర్యవేక్షించడానికి డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. తెలంగాణలో సెల్ టవర్‌లు సరిగా పనిచేయని పరిస్థితులలో ఉపాధి కూలీల పనుల పోటోలు అప్ లోడ్ చేయకపోవడం వల్ల వేతనాలు సరిగా అందడం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగ కల్పన చేయలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు సక్రమంగా వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలలో ఉపాధి హామీ సదస్సులు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో పేదల స్వాధీనంలో ఉన్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని, అలాగే పేదల స్వాధీనంలో ఉన్న సాగు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సజన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.జంగయ్య, యేసు, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, హనుమకొండ జిల్లా సీపీఐ కార్యదర్శి కర్రె బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మద్దెల ఎల్లేష్, మంచాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-డెస్క్



ఇటీవల బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ను స్టేషన్‌ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు కలెక్టర్‌గా రావడాన్ని స్వాగతిస్తూ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా కడియం తన నియోజకవర్గ పరిధిలోని లింగాలగణపురం, రఘునాథపల్లి మండలాల్లోని పలు సమస్యలపై కలెక్టర్‌తో చర్చించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ కాల్వ గురించి, పలు గ్రామాల రెవెన్యూ సమస్యలను కలెక్టర్ కు వివరించారు.

నియామక పత్రాల కోసం అభ్యర్థుల తరలింపు

- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-డెస్క్



గురుకులాల్లో ఎంపికైన టీజీటీ, జేఎల్, డిఎల్, పోలీస్ కానిస్టేబుల్స్, మెడికల్ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాల కొరకు 80 మందిని రెండు బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆయా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్న దృష్ట్యా తరలించిన అభ్యర్థుల బస్సులను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులతో పాటు జిల్లాస్థాయి అధికారులు నియమించి వారి వెంట హైదరాబాద్ పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రంగాచారి, జెడ్పి సీఈఓ అనిల్ కుమార్, సివిల్ సప్లై డిఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలి

- కలెక్టర్, శాసన సభ్యులకు వినతిపత్రాలు

నవతెలంగాణ-డెస్క్



జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు సోమవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషతో పాటు జిల్లాలోని శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, యశస్విని రెడ్డి, కడియం శ్రీహరిలకు వేరు వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్, కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీకై డీడీలు కట్టి ఒక సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 వేలకుపైగా గొల్ల కురుమలు డీడీలు చెల్లించి అప్పులపాలయ్యారని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పంపిణీ జరిగేలా నియోజకవర్గ శాసనసభ్యులు కృషి చేయాలని కోరారు. జిల్లాలో రెండో విడత కింద 4499 మంది గొల్ల కురుమలు అర్హులుగా ఉన్నారని, రెండో విడత కోసం 2757 మంది డీడీలు తీయగా కేవలం 416 మందికి మాత్రమే గొర్రెల పంపిణీ జరిగిందని, మిగతా లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. గతంలో జరిగిన గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయని, అక్రమార్కులపై చర్యలు తీసుకుంటూ మిగతా అర్హులైన గొల్ల కురుమల నగదు బదిలీ చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య, సహాయ కార్యదర్శి కన్నబోయిన బాలరాజు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 3485 మంది హాజరు

నవతెలంగాణ-డెస్క్

జిల్లా వ్యాప్తంగా 18 పరీక్ష కేంద్రాల్లో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 3485 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విభాగంలో 3570 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 85 మంది గైరాజరైనట్లు పేర్కొన్నారు. ఒకేషనల్ విభాగంలో 1381 మంది విద్యార్థులుగాను 131 మంది గైర్హాజర్ కాగా 1250 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-డెస్క్

బచ్చన్నపేట మండలంలోని, చిన్నరాంచర్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ డిసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆధ్వర్యంలో చిన్న రాంచర్ల మాజీ సర్పంచ్, పిన్నింటి బాపురెడ్డి, మాజీ మహిళ జాగృతి బచ్చన్నపేట మండల అధ్యక్షురాలు కావ్య రెడ్డి, మాజీ వార్డు మెంబర్ బాలరాజు, మంద కమలాకర్ రెడ్డి, కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని, ఆరోగ్యశ్రీ పెంపు మహిళలకు ఉచిత బస్సు, ప్రతిఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ ఇవ్వడం ఆనందకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి, బల్సే రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మాల్ల సిద్దులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, నిమ్మ నర్సిరెడ్డి, గాదెపాక దిలీప్, మహిళా అధ్యక్షురాలు గొల్లపల్లి ఊర్మిళ పాల్గొన్నారు.



సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మకు అరుదైన గౌరవం

- రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మదర్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సైదా పోరాట యోధురాలు సాకలి ఐలమ్మకు అరుదైన గౌరవం దక్కిందని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్ అన్నారు. ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తిలో గల ఐలమ్మ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మదర్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాడిన వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం రజకుల ఆత్మ గౌరవానికి స్ఫూర్తిదాయకమన్నారు. ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు కోసం కృషి చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్,ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, జిల్లా నాయకులు లొంక ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు గుమ్మడిరాజు పాపయ్య, చిట్యాల శ్వేత సంపత్, చిట్యాల ఎల్లయ్య, జ్యోతి కొమురయ్య, చిలూరి సోమరాజు, చీలూరి అంజయ్య చిట్యాల సాంబరాజు, గుమ్మడిరాజ కొమురయ్య, మచ్చ సోమయ్య, గుడికందుల రవి తదితరులు పాల్గొన్నారు.

వర్ష స్ఫూర్తితో ముందుకు సాగాలి : హెచ్ఎం

నవతెలంగాణ-పాలకుర్తి



వర్షస్ఫూర్తితో విద్యార్థిని, విద్యార్థులు ముందుకు సాగాలని విసునూరు ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ సోమన్న అన్నారు. మండలంలోని విసునూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలగాని వర్ష గత సంవత్సరం అకాలమరణం పొందడంతో మార్చి 4 సోమవారం వర్ష పుట్టినరోజు సందర్భంగా వర్ష తల్లిదండ్రులు బాలగాని స్వరూప కుమార్‌లు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ వర్ష మృతి విద్యారంగానికి, విద్యార్థిని, విద్యార్థులకు తీరని లోటన్నారు. చదువుతోపాటు ఆటల్లో వర్ష ప్రతిభ కనబరిచేదేనని తెలిపారు. వర్ష పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో ఖాళీ అవుతున్న కారు

- హస్తం గూటికి తొర్రూరు సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు
- అవిశ్వాసానికి ముందే దూకుడు పెంచిన కాంగ్రెస్
- బీఆర్ఎస్‌పై ఆట మొదలు పెట్టిన ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో కారు పార్టీని ఖాళీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆట మొదలుపెట్టింది. 2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికార ప్రయోగాన్ని సర్వం ఉపయోగించడంతో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు ఝాన్సీరెడ్డి అండ దండలతో ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డిని గెలిపించి పాలకుర్తి ఇలాకాపై కాంగ్రెస్ జెండానుఎగురవేశారు.మాజీ మంత్రి ఓటమిని చవిచూసినప్పటికీ జీర్ణించుకోలేక కుట్రలకు పాల్పడుచున్నాడని విమర్శలు బలంగా ఉన్నాయి. మండలంలోని ఎల్లారాయని తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డిని తొలగించేందుకు తొమ్మిదిమంది డైరెక్టర్లతో కలిసి అవిశ్వాసానికి తీర్మానం చేయించి డిసిఒకు ఫిర్యాదు చేయించాడనే ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు చేసి వారం గడవకముందే అవిశ్వాసం వీగిపోవాలని లక్ష్యంతో ఝాన్సీరెడ్డి కారు పార్టీలో ఉన్న చైర్మన్‌తో వైస్ చైర్మన్, డైరెక్టర్లను సోమవారం హస్తంగూటికి చేర్చుకున్నారు. అవిశ్వాసానికి ముందే దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌ను మట్టి కరిపించేలా వ్యూహరచనలు చేశారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాలకుర్తి నియోజకవర్గంలో ఆట మొదలుపెట్టిన ఝాన్సీరెడ్డి బీఆర్ఎస్ నేతలపై దృష్టి సాధించారు. పాలకుర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి పేరు వినపడకూడదనే లక్ష్యంతో ప్రణాళికను సిద్ధం చేశారు. తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి బీఆర్ఎస్‌లో ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చాడనే అభియోగంతో అవిశ్వాసానికి శ్రీకారం చుట్టారు. అవిశ్వాసానికి డైరెక్టర్లు హాజరు కాకూడదనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీకి సహకరించిన చైర్మన్ గోనె మైసిరెడ్డిని చైర్మన్‌గానే కొనసాగించాలని దృఢ సంకల్పంతో ఝాన్సీరెడ్డి రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల మెజారిటీ స్ఫూర్తితో పార్లమెంటు ఎన్నికల్లో మరింత మెజారిటీ తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని సామాజిక వర్గాలకు పార్టీలో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

హస్తం గూటికి సొసైటీ చైర్మన్ మైసిరెడి...

మండలంలోని తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డితో పాటు వైస్ చైర్మన్ బానోతు రందన్ నాయక్, డైరెక్టర్లు దామర అంజయ్య, పులి ప్రభాకర్ గౌడ్, ముస్కు కేశవరెడ్డి, బీఆర్ఎస్ రైతు విభాగం మండలాధ్యక్షుడు ఏనుగు అంజిరెడ్డిలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మైసిరెడ్డి మాట్లాడుతూ అవిశ్వాసం పేరుతో చైర్మన్గా తొలగించేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్ర చేశాడని విమర్శించారు. కుట్రలకు ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ తీరు మారలేదని మండిపడ్డారు. రాబోవు రోజుల్లో మాజీమంత్రి దయాకర్ రావుకు,బీఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బోబ్బాల రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పోగు శ్రీనివాస్, పసులాది వెంకటేష్, బక్క పుల్లయ్య, మాజీ ఎంపీపీలు గద్దం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-జనగామ



పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జనగామ జిల్లా ఆఫీసులో గంగాపురం మహేందర్ అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జి.నాగయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పేదలకు పెంచాలని డిమాండ్ చేశారు. పేదల గుడిసెలు వేసుకున్న చోట పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అలాగే ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించాలని కోరారు. భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తూ ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఉపాధి హామీ వంద రోజుల పని దినాన్ని 200 పెంచుతూ రోజువారి వేతనం ఎలాంటి కోతలు లేకుండా 800 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోత్కనూరి ఉపేందర్, పోలాస కిష్టయ్య, గోసంగి శంకరయ్య, సంఖ్య రామ్ నాగేష, మమత, సుధా, రజిత, యాకన్న, కుమార్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి ప్రజల నుంచి 112 ఫిర్యాదులను స్వీకరిం చారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. వచ్చిన ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఆర్జీలు పెండింగ్లో లేకుండా నోటీసులు జారీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. తమ ఆస్తిని అమ్మినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సాదా బైనామాను రద్దు చేయాలని రఘునాథపల్లి మండలం బాంజిపేట గ్రామానికి చెందిన బిట్ల నరేష్ దరఖాస్తు చేసుకున్నారు. తన అన్న తన భూమిని అక్రమంగా ఆయన పేరు మీద రాయించుకున్నాడని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుని తన న్యాయం చేయాలని కన్నెబోయినగూడెం గ్రామానికి చెందిన జయరాజు దరఖాస్తు చేశారు. జనగామ మండలం పసరామట్ల గ్రామ సర్పంచ్ తమను భయభ్రాంతులకు గురి చేసి తమ ఇండ్ల స్థలాలు లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని డిపిఓకు ఆ గ్రామస్తులు పదిమంది విజ్ఞప్తి చేశారు. జాఫర్‌ఘడ్ మండలం షాపల్లి గ్రామానికి చెందిన అమరేందర్ రెడ్డి తమ భూమిపై విచారణ చేసి తమకు వచ్చే భాగాన్ని ఇప్పించి తమ పేరు నమోదు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామానికి చెందిన మల్లేశం అక్రమ పట్టా భూమి రద్దు కోసము తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డిఆర్‌డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి, టిడబ్ల్యూ జయంతి, డిఏఓ వినోద్ కుమార్, రవీందర్, డిపిఓ రంగాచారి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలకుర్తిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల



పాలకుర్తి నియోజక వర్గాన్ని ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాలే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మొండ్రాయితో పాటు మండల కేంద్రంలో సిసి రోడ్డు సైడ్ డ్రైనేజీ కాలువ లపనులను ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో పాలకుర్తి ఎమ్మెల్యే నిర్లక్ష్యం మూలంగా నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని ఆ ప్రభుత్వంలో నిరంకుశ పాలన సాగిస్తూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని అందుకే పాలకుర్తి ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పారన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్నీ మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రజలు, ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం సహాయ, సహకారాలు అందించాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ ఒకదాని వెంట ఒకటి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే ఆరు గ్యారెంటీలలో నాలుగు పూర్తి చేయడం జరిగిందని, త్వరలోనే మిగతా రెండింటిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఎంపీపీ జ్యోతి, ఎంపీటీసీ విజయలక్ష్మి, అమరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ నాయకులు రాజేష్ నాయక్, జిల్లా నాయకులు సోమ నరసయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఎస్సీ, ఎస్టీసెల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అద్దె బస్ డ్రైవర్ల సమ్మె సక్సెస్

- సీఐటీయూ పోరాట ఫలితంగా వేతనాల పెంపు
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు క్లీనర్ల సమస్య పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సక్సెస్ అయిందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు,క్లీనర్లు తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలో సమ్మె ఆందోళన నిర్వహిస్తున్నారు. సోమవారం అద్దె బస్సు ఒనర్ అసోసియన్ ప్రతినిధులు అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులతో నిర్వహించిన చర్చల్లో వేతనాల పెంపు,సంవత్సరానికి బోనస్, యూనిఫామ్ అంశాలపై ఉమ్మడిగా అంగీకారం రావడంతో చర్చలు సఫలమయ్యాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు క్లీనర్ల సంఘం గౌరవాధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అద్దె బస్ డ్రైవర్స్ క్లీనర్స్ సమ్మె నిర్వహించిన పోరాట ఫలితంగానే యాజమాన్యం అద్దె బస్ డ్రైవర్ల వేతనాలను పెంచిందని తెలిపారు.యాజమాన్యం కార్మికుల మధ్య ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఆర్టీసీ అద్దెబస్సు డ్రైవర్స్ సమ్మెకు సహకరించిన నాయకులకు అధికారులకు ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు జోగు ప్రకాష్, హైర్ బస్ డ్రైవర్స్ క్లీనర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి బిక్షపతి, మడికంటి రాజు, కోశాధికారి దామెర వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బాల్నే రమేష్, జొన్న వెంకటరెడ్డి, చేవెళ్లి కొమరయ్య, ప్రచార కార్యదర్శి వడ్లకొండ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెవుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బోడరాజు, సహాయ కార్యదర్శులు దాసరపు భాస్కర్, కన్నెబోయిన బాలరాజు, కమిటీ సభ్యులు అనిల్ కుమార్, రామ్ దయాకర్, నరసింహులు, ఆంజనేయులు, నాగరాజు, మేకల సతీష్, సాయికుమార్, యాట కుమార్, వెంకటేష్, సీ. లక్ష్మణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



పర్యవేక్షణ లేక దెబ్బతిన్న కాలువలు

- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు ఇబ్బందులు : ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-డెస్క్

అశ్వారావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువ పనులను పర్యవేక్షణ లేక కాలువ దెబ్బతిందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని బతుకమ్మకుంట నీళ్ల, నెల్లుట్ల చెరువు సైఫాన్, కలెక్టరేట్ దగ్గర నుండి సైఫాన్ 17.30 కి.మీ,16 ఎల్,ఓటి పాయింట్, నెల్లుట్ల ప్రధాన కాలువను సందర్శించి దిగువ భూములకు నీరు సరఫరా అయ్యే మార్గాల గురించి ఆరా తీశారు.లింగాలఘనపూర్ మండలంలోని గ్రామాలకు నీటి సౌకర్యం కల్పించడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. కాల్వల మీదుగా తానే స్వయంగా పర్యటించి కాల్వల ప్రక్కన ఉన్న చెట్లను పొదలను తొలగించాలన్నారు. పర్యవేక్షణ లేక కాల్వలో చెట్లు ముళ్ళపొదలు పెరిగాయన్నారు.తుంగ,మట్టి తీయకుండా నీళ్లను వదలదం సరైందికాదన్నారు. అధికారుల, కాంట్రాక్టర్ల అలసత్వంతో పనులు జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే జనగామ పట్టణం నుండి వచ్చే డ్రైనేజీ వాటర్‌ని నెల్లుట్ల చెరువులో కలవడం వల్ల కలుషితమవుతుందన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకొని చెరువులో నీళ్ల కలుషితం కాకుండా కాపాడాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులను మర్చిపోయిందన్నారు. వ్యవసాయానికి కావల్సిన 24 గంటల కరెంట్ అందించడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీలు జయశ్రీ ఉపేందర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, నీటిశాఖ అధికారులు పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు

- సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



మహాశివరాత్రినిపురస్కరించుకుని ఈనెల 8 నుండి 11 వరకు జరిగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుచున్న ఏర్పాట్లను సిఐ మహేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, కళ్యాణం సందర్భంగా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు.బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మి ప్రసన్న, ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్, పోలీస్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



కళ్యాణ మహోత్సవం కరపత్ర అవిష్కరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్వయంభూ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కరపత్ర అవిష్కరణ సోమవారం జరిగింది. ఈనెల 7నశ్రీ పార్వతీ సమేత కళ్యాణ మహోత్సవం, 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఊరేగింపు జరుగుతుందని అర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గన్ను నరసింహులు, గౌరిశెట్టి శ్రీనివాస్, గన్ను రమేష్, కొత్తపల్లి వెంకటేశ్వ ర్లు, పులి రమేష్, చింతకుంట్ల జగన్ రెడ్డి, మాదారపు హరిప్రసాద్, పిల్లలమర్రి రఘుపతి, గోలి శీను, పద్మ వేణుగోపాలచారి, నారగోని పద్మ, గుండు మీనాక్షి, రామలింగం, చంద్రకళ, బొల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 37 సంవత్సరాల తరువాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మహాదేవరెడ్డి, అనుప్ కుమార్, కోదండపాణి, ముగ్దుంపుర ఉపేందర్, ఆదిలక్ష్మి, రఘుపతిరావు, రాధాకిషన్ రావ్‌లు హాజరు కాగా వారిని ఘనంగా సన్మానించారు. సాయంత్రం వరకు సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థుల సన్నాహక కమిటీ సభ్యులు పెండ్లి త్రివేణి, నెల్లుట్ల సునీత రాణి, పార్శి రంగారావు, మొగుదుంపురం కిషోర్ కుమార్, పోతకనూరి వేణుగోపాల చారి, శ్రీనివాస్‌లతో పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' కథనానికి కదిలిన అధికార యంత్రాగం



నవతెలంగాణ-ఇనుగుర్తి

'లాలుతండాలో త్రాగునీటి ఇబ్బందులు' అనే శీర్షికతో **'నవతెలంగాణ'** దినపత్రికలో వచ్చిన కథనానికి 24 గంటలు గడవకముందే డీఎల్‌పీఓ గంగాభవాని, ఎంపీవో ప్రసాద్ రావు స్పందించి అధికారులు యుద్ధ ప్రాతిపదికన లాలు తండాకు చేరుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. డీఎల్‌పీఓ గంగాభవాని మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా నీటిని పంప్ హౌస్‌ల ద్వారా పంపించి ప్రతి ఇంటికి చేరే విధంగా చర్యలు చేశాం కానీ రిజర్వేయర్‌లో నీటి శాతం తక్కువ ఉన్నందువలన నీటిని అందించలేక పోతున్నామని, వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి మండలానికి స్పెషల్ అధికారులను కేటాయించినట్లు, గతంలో ఉన్న ప్రభుత్వ బావులు, బోర్లు, చేతిపంపులను పునర్ ప్రారంభించి ప్రతి ఒక గ్రామానికి, తండాలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో మంత్రి సీతక్క, వారి ఆదేశాల మేరకు అభివృద్ధి పనిలో భాగంగా స్థానిక కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో 90 లక్షల రూపాయలతో 5 సీసీ రోడ్ల పనులను కొత్తగూడ-గంగారం ఉమ్మడి మండలాల కాంగ్రెస్ ఇన్చార్జి కుంజ కుసమాంజలి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కువగా కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలు అభివృద్ధిలో వెనుకబడిన మండలాలు అందుకే మంత్రి సీతక్క ప్రత్యేకంగా చొరవ చూపి ఉమ్మడి మండలాలకు అభివృద్ధి పనిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణ పనులకు నిధులు ఇచ్చారని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు పనులలో నాణ్యత లోపం ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, టౌన్ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, మల్లెల రణధీర్, ఇర్ప రాజేశ్వర్, హలవత్ సాలుకి సురేష్ ఎంపిటిసి కొత్తగూడ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పసుల ఘట్టయ్య, బంగారి భారతి కిషన్, గ్రామ దొర పటేల్ పాల్గొన్నారు.

మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు జలక్

- వైస్ చైర్మన్ ఫరీద్ పై నెగ్గిన అవిశ్వాసం
- రాజకీయాలకతీతంగా చేతులెత్తిన కౌన్సిలర్లు
- చక్రం తిప్పిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ టిఆర్ఎస్ మాజీఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌కు మున్సిపల్ కౌన్సిలర్లు జలక్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేప్రధాన అనుచరుడుగా ముద్ర పడిన మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ పై అసంతృప్త కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస పరీక్షకు అనుకూలంగా 30 మంది చేతులు ఎత్తారు. వ్యతిరేకంగా ఒకే ఒక్కడు ఫరీద్ మాత్రమే తన ఓటు తాను వేసుకున్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్ర రావు వెనుక ఉండి చక్రం తిప్పారు.అవిశ్వాస పరీక్షకు ఆయన కూడా హాజరై అనుకూలంగా ఓటు వేశారు.దీంతో ఆర్డీవో అలివేలు, అధికారి అవిశ్వాస పరీక్ష నేగ్గిందని మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ పదవి కోల్పోయినట్టు ప్రకటించారు. వివరాల ప్రకారం మహబూబాబాద్ మున్సిపాలిటీలో 36 మంది కౌన్సిలర్ ఉండగా భానోత్ రవికుమార్ అనే కౌన్సిలర్ మృతి చెందడంతో 35 మంది ఉన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన టిఆర్ఎస్ కాంగ్రెస్ సిపిఎం కౌన్సిలర్లు 29 మంది సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగకు కలెక్టరేట్‌లో అవిశ్వాస వినతిపత్రం అందజేశారు. సోమవారం మహబూబాద్ మున్సిపాలిలో మూడు గంటలకు అవిశ్వాస పరీక్ష నిర్వహించారు. అవిశ్వాస పరీక్షలో టిఆర్ఎస్ 18 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 9 మంది సిపిఎం కౌన్సిలర్లు ఇద్దరూ ఫరీద్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తారు. అవిశ్వాసానికి వ్యతిరేకంగా వైస్ చైర్మన్ ఫరీద్ ఒక్కడే చెయ్యి ఎత్తారు. ఈ క్రమంలో అవిశ్వాసం నెగ్గిందని వైస్ చైర్మన్ పదవి కోల్పోయాడని ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో అలివేలు ప్రకటించారు. అవిశ్వాస పరీక్షకు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు కూడా హాజరై అనుకూలంగా ఓటు వేశారు. మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో టిఆర్ఎస్ కౌన్సిలర్లు



కర్పూర పద్మ చిట్యాల జనార్ధన్ హాజరు కాలేదు. 33 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. 30 మంది కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం కౌన్సిలర్లు చేతులు ఎత్తారు. ఇందులో మానసికంగా దెబ్బతిన్న బాలు నాయక్ చేతులు ఎత్తినప్పటికీ సంతకం టాలీ కాలేదు. దాంతో ఆయన ఓటును తిరస్కరించారు. 29 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 30 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేసినట్టు అయింది. ఇకపోతే సిపిఐ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు నీరజ, అజయ్ సారథి మున్సిపల్ అవిశ్వాసానికి హాజరైనప్పటికీ చేతులెత్తకుండా తటస్థంగా ఉండి పోయారు. ఈ క్రమంలో అవిశ్వాస పరీక్ష విజయవంతం కావడంతో కౌన్సిలర్లు ఆనందోత్సాహం ఏర్పడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, సిపిఎం ఫ్లోర్ లీడర్ సుర్జపు సోమయ్య, టిఆర్ఎస్ కౌన్సిలర్ మారినేని వెంకన్న మాట్లాడారు. మహబూబాబాద్ మున్సిపార్డులో టిఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ ఎన్నికైన నాటు నుంచి ఏరోజు ప్రజా సమస్యలు పట్టించు కోలేదని కౌన్సిలర్లు మనోభావాలను విస్మరించాడని నియంతృత్వంగా వ్యవహరించాడని దాంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయిందని అన్నారు. అంతేకాక మున్సిపల్ అధికారులు సైతం తప్పుగా పట్టించి అభివృద్ధిని భ్రష్టు పట్టించారని విమర్శించారు. ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వద్ద నుండి శంకర్ నాయక్ కార్యకర్తలకు ప్రజలకు దూరం చేశాడని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలో వైస్ చైర్మన్ ఎన్నుకుంటామని తెలిపారు

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జలక్...

మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అవిశ్వాసం నెగ్గడం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వర్గీయులకు మింగుడు పడడం లేదు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుంచి 22 మంది కౌన్సిలర్లు గెలవగా ఆపార్టీ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు గెలుచుకుంది. ఆరోజు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఏ కౌన్సిలర్‌ను సంప్రదించకుండా కార్యకర్తలను పట్టించుకోకుండా చైర్మన్‌గా డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎండి ఫరీద్‌ను ఎన్నిక చేశారు వైస్ చైర్మన్ ఎన్నిక పట్ల నాటి నుంచి నేటి వరకు కౌన్సిలర్లులలో తీవ్ర అసంతృప్తి ఉంది ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు చెప్పినప్పటికీ ఆయన నియంతృతంగా వ్యవహరించాలని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వర్గీయులుగా ప్రధాన అనుచరుడుగా ముద్రపడిన ఫరీద్‌ను అవిశ్వాస పరీక్ష నుంచి గట్టెక్కించడం కోసం మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ప్రయత్నం చేశారు. టిఆర్ఎస్ పార్టీలోని కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేశాడు. అవిశ్వాస పరీక్షలకు అనుకూలంగా ఓటు వేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని తనను కాదని తన అనుచరుడికి వ్యతిరేకంగా ఓటు వేస్తారా అంటూ కౌన్సిలర్లను హెచ్చరించారని సమాచారం. దాంతో తీవ్ర మనోవేదనకు మనస్థాపానికి గురైన కౌన్సిలర్లు సహనం కోల్పోయారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఒక్కని కోసం 29 మంది కౌన్సిలర్ల మనోభావాలను పట్టించుకోకుండా ఏకపక్షనా వ్యవహరించడం నియంతృత్వానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురైన కౌన్సిలర్లు పట్టు విడవకుండా స్వచ్ఛందంగా వచ్చి మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు.



తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మామిడి తోటల్లో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డ్ ఏజీఎం ఎల్.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో మామిడి క్షేత్రాల్లో క్లైమేట్ చేంజ్ ప్రోగ్రాం కింద మామిడి రైతులకు ఫ్రూట్ ప్రొడక్షన్ బ్యాగులు కట్టే విధానంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి తోటల్లో మామిడికాయలకు బ్యాగులు కట్టే విధానం రైతులు అలవర్చుకోవాలని, మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంచి తే రైతులకు మంచి ఆదాయం వచ్చే విధంగా ఉపయోగపడతాయని తెలిపారు. హార్టికల్చర్ ఆఫీసర్ రాజేష్ మాట్లాడుతూ బ్యాగులు కట్టే విధానంతో అధిక ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కర్ణాకర్ రెడ్డి, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

అంతర్గత రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందని పార్టీ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లూనావత్ తండ గ్రామపంచాయతీలో 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను రఘువీరారెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కొన్ని తండాలను ఎలాంటి అభివృద్ధి జరగనివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ కృషి ద్వారా నియోజకవర్గంలో 14 కోట్ల రూపాయలతో గ్రామాలు తండాలలో అంతర్గత రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అంతేగాక వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లూనావత్ వెంకన్న, బానోత్ బిల్ నాయక్, లక్‌పతి,బీరెడ్డి, ఎల్‌రెడ్డి, జైత్రం నాయక్, బద్రు, లింగ్య, రవి, లక్ష్మణ్, బిక్షపతి, సైదుల్, బిక్ నాయక్, బొడ్డు వెంకన్న పాల్గొన్నారు.

మహిళా సాధికారత కోసం కృషి చేయాలి : సిడిపిఓ శిరీష

నవతెలంగాణ-మరిపెడ

మహిళల సాధికారత కోసం కృషి చేయాలని మరిపెడ ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష అన్నారు.సోమవారం మరిపెడ మండలం నీలుకుర్తి సెక్టార్ పరిధిలో చిల్లంచర్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవడం లేదని ఆమె పేర్కొన్నారు.డ్వాక్రాసంఘాల ద్వారా మహిళలకు రుణ సదుపాయాలు అందిస్తున్న వాటిని వృధా చేయకుండా పిల్లల చదువులకు కుటుంబ అభివృద్ధికివాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, సూపర్వైజర్ రాణి, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్

- డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్

నవతెలంగాణ-చిన్నగూడూరు

విద్యార్థులకు చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన జన్మదిన వేడుకల సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ వార్షిక పరీక్షలకు ఈసమయంఎంతో విలువైనదని, పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, కిరణ్, యాకేష్ గౌడ్, నరేష్, యాకన్న యాదవ్, నాయకులు ఆదాం, జీవన్, నరసయ్య, శ్రీను, శేఖర్, శ్రీను, అనిల్, రాములు, ఉప్పలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాలయేసు పాఠశాల యాజమాన్యం కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

పట్టణ ప్రాంత పాఠశాలలను తలదన్నేలా బాలయేసు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసే యాజమాన్యం కృషిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అభినందించారు. సోమవారం మండల కేంద్రంలో గల బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల 23వ వార్షికోత్సవ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లను పరిశీలించిన ఆమెకు విద్యార్థులు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులు వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలను నృత్య రూపంలోచూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు విద్యార్థులకు ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్‌లను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, మదన్మోహన్, మహేష్, పాషా పాల్గొన్నారు.



అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ్విని రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అరిపిరాల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపెడతామని అన్ని విధాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య, నాయకులు చెవిటి సధాకర్, అధికారులు ఏఈ యుగేందర్ నాయకులుపాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మరిపెడ

మహిళా హక్కులు చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి అబ్బాయి పాలెం సెక్టర్ సూపర్వైజర్ విజయ అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కామెంట్ల విజయకాంత, అలవాల సరస్వతి, ధారావత్ లలిత, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గౌరవం

- జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పిరికి పండ్ల అశోక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

చదువుతోనే సమాజంలో గౌరవం దక్కుతుందని సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ లలిత అధ్యక్షతన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సహకారంతో జరిగిన ప్రేరణ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు, ప్రవర్తనతో ఉన్న సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చు అని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు, చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, కస్తూర్బా విద్యాలయ ఉపాధ్యాయులు రాజమణి, సుజాత, సరోజ, శారద, శ్రీవాణి, సునీత దేవి, సరోజినీ దేవి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం

నవతెలంగాణ-బయ్యారం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. మండలంలోని దరఖాస్తుదారులు కొత్తగా అప్లికేషన్ చేయడం, పాత వాటిలో తప్పులు ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని భూపతిపేట ఎంపీయుపిఎస్‌పాఠశాలలో గంగుల చంద్రమౌళి జ్ఞాపకార్థం అతని కుమారుడు గంగుల రేణుక విశ్వేశ్వర్ దంపతులు పాఠశాలలోని విద్యార్థులందరికీ వాటర్ బాటిల్స్ సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లం గోపి, ఉపాధ్యాయులు నీరజ, చైతన్య, వసంత, రమేష్, మల్లారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలి

- టిపిటిఎఫ్ మండలాధ్యక్షులు సోమ రవి

నవతెలంగాణ-గూడూరు

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలని టిపిటిఎఫ్ గూడూరు మండలాధ్యక్షులు సోమ రవి అన్నారు. టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 10న నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే విగ్రహ విష్కరణ-మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల గూడూరులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి సమక్షంలో కరపత్రం ఆవిష్కరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండలాధ్యక్షులు సోమ రవి,జిల్లా నాయకులు మహబూబ్ అలీ, ఊకె శ్రీనివాస్, మండల నాయకులు మేడ జగ్గయ్య, నర్సయ్య, ఆదినారాయణ, శ్రీనివాస రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ బాల కుమార స్వామి జాతర

నవతెలంగాణ-గంగారం

గంగారం మండల కేంద్రంలోని మడగుడంలో చుంచావంశీయుల ఇలవేల్పు అయిన శ్రీ బాల కుమార స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరను గిరిజనుల సాంప్రదాయం ప్రకారం డప్పు సప్పులతో డోలు వాయిద్యాల నడుమ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎలక్ట్రికల్ ఎస్సీ జనగాం నరేష్ దంపతులు పాల్గొని తమ ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో చుంచ వంశీయులు చుంచా సారయ్య దొర, చుంచ మహేందర్, వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ నారాయణ చుంచ పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని భూపతిపేట గ్రామపంచాయతీ కొత్తపేటలో ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పత్తి వెంకటయ్య దంపతులు కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం కూడా కూలీకి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు ఇంటిపై నుండి మంటలు రావడంతో స్థానికులు గమనించి ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంట్లో సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న రెవిన్యూ సిబ్బంది ఆడికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు. వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయంను గూడూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్ట వెంకన్న ఆధ్వర్యంలో అందజేశారు. శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరాస్వామి, భూపతిపేట అధ్యక్షులు గెల్లే రాజబాబు, పెద్దకాసు రవి, సాంబమూర్తి,కొట్టెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-బయ్యారం

ఖమ్మం మార్కెట్లో రైతులను దోచుకుంటున్న వ్యాపారస్తులు దళారుల దోపిడిని అరికట్టాలని ధర్నా నిర్వహిస్తున్న రైతులను, రైతు సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని వారిని వెంటనే విడుదల చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వెంకట్రాంపురంలో ప్రభుత్వ దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగ సమస్యలు పరిష్కరించకుండా, రైతులను అప్పుల పాలు చేసిందని, మా ప్రభుత్వం ఏర్పడితే రైతులకు మేలు జరుగుతుందని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అధికారానికి వచ్చిన తర్వాత రైతాంగ సమస్యలు పరిష్కరించకుండా ఉన్న నేపథ్యంలో మార్కెట్లలో వ్యాపారస్తులు, దళారులు ములాకాతై రైతులను దోపిడీ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న పరిస్థితుల్లో రైతులు శాంతి యుతంగా మార్కెట్ ఎదుట తమ సమస్యల్ని పరిష్కరించాలని ధర్నా నిర్వహిస్తున్న రైతులను, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధన్నను, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై. ప్రకాష్, వెంకట్రాం రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వై.జానకి, పివైఎల్, పిడిఎస్యు నాయకులు ఉమాశంకర్, సుభాన్, ఐఎఫ్టియు నాయకులు వెంకన్న తదితరులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, రామచంద్ర మురళి, వల్లాల బిక్షం, తేజావత్ హుస్సేన్, అజ్మీర తేజ, వల్లాల మధు, మాలోతు బిక్షం, కె. సుజాత, దిడ్డి అండమ్మ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు వీరయ్య

నవతెలంగాణ-గార్ల

రైతులు,కూలీ లను దోపిడీ చేస్తున్న భూస్వాములకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిన విప్లవ యోధుడు గౌని వీరయ్య అని న్యూడెమోక్రసీ పార్టీ బయ్యారం సబ్- డివిజన్ నాయకుడు గౌని భద్రయ్య, మద్దివంచ మాజీ సర్పంచ్ కుసిని బాబు రావు లు అన్నారు. ఎన్ డి సీనియర్ నాయకులు గౌని వీరయ్య 39 వ వర్ధంతిని మండలంలోని మద్దివంచలో గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య స్మారక స్తూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు చిర్రా పాండు రంగయ్య, విజ్ఞాన కేంద్రం వద్ద మారుతి శ్రీ రాములు, అమ్మానాన్నల ప్రాంగణం వద్ద కుషిని బాబురావులు ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ భూ స్వాములకు వ్యతిరేకంగా పోరాడుతూ భూస్వాముల భూములను పేదలకు పంచారని,కూలీ రేట్ల పెరుగుదల కోసం పోరాటాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారాని వీరయ్య సేవలను కొనియాడారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో నాయకులు రంగారావు,గౌని మల్లేశం,

మానుకోట విద్యావంతులకు సువర్ణావకాశం

- గ్రంథాలయ ఆవరణలో నవ తెలంగాణ పుస్తక ప్రదర్శన
- బుక్ హౌస్ మేనేజర్ బండారు బాబు

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యావంతులకు మేధావులకు నిరుద్యోగులకు విద్యార్థులకు 'నవ తెలంగాణ' బుక్‌హౌస్ ఆదరణ ప్రత్యేక సువర్ణ అవకాశం కల్పించినట్లు బుక్ హౌస్ మేనేజర్ బండారు బాబు తెలిపారు. సోమవారం మహబూబాబాద్ గ్రంథాలయ ఆవరణలో నవతెలంగాణ పుస్తక ప్రదర్శన విక్రయాలు ప్రారంభించినట్లు తెలిపారు. నవతెలంగాణ బుక్ హౌస్‌లో విద్యావంతులకు కావలసిన రాజకీయ విశ్లేషణలు ప్రత్యేక కథనాలు మహనీయుల జీవిత చరిత్రలు అన్నీ నిక్షిప్తమై ఉన్నాయని అన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన అన్ని అకాడమీకు పుస్తకాల రెఫరెన్సులు విద్యార్థుల భవిష్యత్తు భరోసాకు సంబంధించి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అన్ని రకాల పుస్తకాలపై వివిధ రకాల రాయితీలు అందుబాటులో ఉన్నట్లు బాబు తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని మానుకోట జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటింటి పల్స్ పోలియో తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్

పల్స్ పోలియో రోజున చుక్కలు వేయించుకొని పిల్లలకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికి పోలియో చుక్కల కార్యక్రమాన్ని సోమవారం డిఎం అండ్ హెచ్ఓ తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ కొరవి, మల్యాల పీహెచ్సీల పరిధిలో పల్స్‌పోలియో ఇంటింటి సందర్శన చేస్తూ బూత్ ఆక్టివిటీ రోజు చుక్కలు వేసుకున్నారా లేదా అని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా డిఎంహెచ్ఓ ఆదేశానుసారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, పల్స్ పోలియో రెండవ రోజు హౌస్ టు హౌస్ విజిట్ వెరిఫికేషన్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, తలారి వెంకటేశ్వర్ల కాలనీ, సోనియా గాంధీ కాలనీ, గౌతమ్ బుద్ధ కాలనీ, బ్రిక్ లైన్ జమాండ్లపల్లి, హైరిస్ ఏరియాలను కూడా 5 సంవత్సరంలో పిల్లలందరూ పోలియో చుక్కలు వేసుకున్నారా లేదా చూసి, వేసుకొని పిల్లలందరి కూడా మొబైల్ టీం ద్వారా వేయడం జరిగింది. ఈరోజు వేసుకోలేని వారు రేపటి రోజు వేసుకోగలరని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కురవి, వైద్యాధికారి విరాజిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్టార్జునరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి రాజు పురుషోత్తం, హెచ్ ఈ ఓ రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

కవితకు శుభాకాంక్షలు తెలిపిన 'బీరవెల్లి'

నవతెలంగాణ-గూడూరు

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్లమెంటు ఎలక్షన సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మహబూబాబాద్ ఎంపీ టికెట్‌ను సిట్టింగ్ ఎంపీ కవితకు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాలోత్ కవితను కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-గార్ల

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో రైతుల పంటలను దళారులు, కమిషన్ వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి అతి తక్కువ ధరలకు రైతుల పంటలను కొనుగోలు చేయడాన్ని నిరసిస్తూ ఎఐకేయంఎస్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు దారుణ మని ఆ సంఘం మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు.ఎఐకేఎంఎస్ నాయకుల అక్రమ అరెస్టు లను ఖండిస్తూ స్థానిక చాపల మార్కెట్ సెంటర్‌లో అక్రమ అరెస్టులను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ధర్నా నిర్వహించారు.ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ నందు జెండా పాటకు కాకుండా దళారులు,కమిషన్ వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి రైతులు పండించిన పంటల ధరలను తారాస్థాయికి తగ్గించి ఇష్టారాజ్యంగా రైతులను దోచుకు తింటున్నారని ఇదేమని అడిగిన రైతు సంఘం నాయకులను అరెస్టు చేశారని, అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని, మార్కెట్‌లో రైతు లు మోస పోకుండ పటిష్ఠ చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూత్రపు మనోహర్,నాయకులు సిహెచ్ గణేష్, బిమంగీలాల్, ఎం.కొండలరావు, హచ్య, చోక్ల, కాంతి తదితరులు పాల్గొన్నారు.

గృహ జ్యోతితో ఇంటింటికి వెలుగులు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీఇచ్చిన గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించడం ద్వారా ప్రతి పేద కుటుంబంలో వెలుగులు విరజిమ్ముతాయని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టినా 6 గ్యారెంటీ పథకాలో ఒకటి అయినా గృహ జ్యోతి కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు లిగణపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్లు పోతు రాజు, కోడి నాగమణి శ్రీను, టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలీల్, మహబూబాబాద్ మండలం అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

మంత్రి పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలో నేడు (మంగళవారం) రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటన నేపథ్యంలో సోమవారం భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో అదనపు గదులు, సీసీ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, తహసీల్దార్ రవికుమార్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ప్రకాష్‌రావు, డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, వైద్యాధికారి రాజు పాల్గొన్నారు.

కాటాపూర్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలం లోని కాటాపూర్‌లో అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ (సీఐటీయూ) ములుగు జిల్లా కార్యదర్శి కురెందుల సమ్మక్క ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అం దజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేటి స మాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాల న్నారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుప డతాయని చెప్పారు. మహిళలు ఆత్మ రక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరిత, నిర్మల, సుజాత, జయమ్మ శ్రీకళ, వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళల ఉద్యోగులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

గులాబీకి గుడ్ బై...హస్తానికి జైజై..



- కాంగ్రెస్ గూటికి చేరిన టేకుమట్ల జెడ్పీటీసీ
- అదే దారిలో మరికొందరు...
- పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్ఎస్‌కు షాక్



నవతెలంగాణ-భూపాలపల్లి

గులాబీకి పార్టీకి నేతలు, ప్రజా ప్రతినిధులు గుడ్ బై చెబుతున్నారు. పార్లమెంటు ఎన్నికలవేళ ఒక్కొక్కరుగా కారు దిగి హస్తానికి జేజేలు కొడుతున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ముందు కొందరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీలో కొందరు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌ని వీడి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే దారిలో నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో మరికొంతమంది మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం. ఒక్కొక్కరు కారు దిగుతుండటంతో గులాబీ పార్టీకి భారీ షాక్ తగులుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ ఓట మితో డీలా పడింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి లో కాంగ్రెస్ పార్టీ నుండి గండ్ర వెంకటరమణారెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత మూడు నెలలకే హస్తానికి హ్యాండ్ ఇచ్చి కారు ఎక్కారు. దీంతో భూపాలపల్లిలో ఆర్.ఎస్ కు ఎదురులే కుండా రాజకీయాలు నడిచాయి. అయితే 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రమణారెడ్డి ఓటమి చెంది గండ్ర సత్యనారాయణ రావు విజయం సాధించడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్‌లో అసమ్మతి గళం విప్పిన భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కొందరు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఒక్కొక్కరు గులాబీ పార్టీని వీడేం దుకు సిద్ధమవుతుండటం గులాబీ శ్రేణుల్లో ఆందోళనకు గురి చేస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకు మట్ల మండలంలో పట్టున్న నేతగా పేరుగాంచిన జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హస్తంతో దోస్తీ కట్టారు. బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సోమవారం భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో టేకుమట్ల మండలంలో బీఆర్ఎస్ పట్టు కోల్పోయినట్లేనని ప్రచారం జరుగుతుంది.

టేకుమట్ల మండలంలో కారు ఖాళీ....

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కారు ఖాళీ అయింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ఆధ్వర్యంలో టేకుమట్ల మండలం బీఆర్ఎస్ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డితోపాటు మాజీ సర్పంచ్‌లు పోలవేణి పోశాలు, పులి సునీత అంజిరెడ్డి, నందికొండ శోభ మైపాల్, అడగాలి లత రామారావు, పొలాల సర్వోత్తమ్ రెడ్డి, చింతలపల్లి విజయస్వామిరావు, ఎంపీటీసీలు పప్పుల విజ యలక్ష్మి సంజీవయ్య, ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, గంధం వజ్ర సారయ్య, మాజీ మండల అధ్యక్షులు కత్తి సంపత్ , మాజీ ఎంపీపీ జయసుధ విష్ణువర్ధన్ రావు, వీరితోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

గుడిసెవాసుల కనీస అవసరాలు తీర్చాలని ధర్నా



నవతెలంగాణ-వాజేడు

చిమ్మ చీకట్లో గుట్టలపై ఉండటానికి సరైన గూడు, తాగడానికి నీరు, కరెంట్ లేక ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయం భయంతో అల్లాడి పోతున్నామని, గుడిసెవాసులకు కనీస అవసరాలు తీర్చాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. సోమవారం ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుడిసెల కేంద్రం నుండి ఖాళీ బిందెలతో కాలినడకన మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీవో శ్రీకాంత్ నాయుడుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్య దర్శి కొప్పుల రఘుపతి మాట్లాడుతూ... గుడిసెవాసులు ఏడు నెలలుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారు ఉండడానికి సరైన గూడు, తాగడానికి నీరు లేక గుట్టల పై చీకట్లో అనేక ఇబ్బందులతో అల్లాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి మరిచిందని అన్నారు. అధికారుల స్పందించి ట్యాంకర్ ద్వారా ప్రతి రోజు గుడిసె వాసులకు మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జెజ్జరీ దామోదర్, గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కష్ణ బాబు, బత్తుల సంతోష్, సౌమ్య, తోలేం ముత్తయ్య,కుర్సం ప్రవీణ్, కుర్సం శాంత కుమారి పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలకు పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి 52 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ నుండి సిఫార్సు చేసిన ప్రజా సమస్యలకు వెనువెంటనే పరిష్కరించి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి భూపాలపల్లి ఆర్డీఓ మంగిలాల్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఆర్డీఓ మంగిలాల్ సోమవారం విధుల్లో చేరారు. లోక్ సభ ఎన్నికల బదిలీల్లో భాగంగా భద్రాచలంలో పని చేస్తున్న ఆయన ఇటీవల భూపాలపల్లి జిల్లాకు నియమితులయ్యారు. విధుల్లో చేరిన అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రతి మహిళను లక్షాధికారి చేయాలి

అడిషనల్ డీఆర్‌డీఓ గోవిందరావు

నవతెలంగాణ-గణపురం

మహిళా పొదుపు సంఘం లో ఉన్న ప్రతి మహిళ ను లక్షాధికారి చేయాలని అడిషనల్ డి ఆర్ డి ఓ గోవిందరావు అన్నారు సోమవారం మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం ఇమామ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి హాజరైన అడిషనల్ డిఆర్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు మహిళా గ్రూపులో ఉన్న ప్రతి సభ్యులు ఏదో ఒక వత్తిని ఎంచుకొని లక్షాధికారి కావాలన్నారు. అనంతరం నూతనంగా వచ్చిన అడిషనల్ డిఆర్డిఓ ను ఏపిఎం ఇమామ్ ఆధ్వర్యంలో సన్మానించారు ఈ కార్యక్రమంలో డిపిఎం రవికుమార్ హెచ్‌ఆర్ ఏపీఎం రతన్ సింగ్ సీసీలు బాబా శకుంతల సీఎ లు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి కుట్టుమిషన్‌లు

జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు



నవతెలంగాణ-గణపురం

మహిళల ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు జెడ్పీటీసీ గండ్ర పద్మసత్యానారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని గాంధీనగర్, మైలారం గ్రామంలో మహిళా సంఘాల ద్వారా వచ్చిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ల ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రతి మహిళ లక్షాధికారి కావాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ మాదం మమతాసుధాకర్, మైలారం మాజీ సర్పంచ్ నల్లానీ అరుణ తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, నాయకులు కాల్వ రామ్ రెడ్డి, సురేష్, దూడపాక దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభం

- అందరూ పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



మార్చి-8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ ఇండోర్ స్టేడియంలో సోమవారం జిల్లా మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 4, 5వ తేదీల్లో ములుగు జిల్లా మహిళా ఉద్యోగులందరికీ చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, షటిల్, టెన్నికాయిట్, అంత్యాక్షరి, టగాఫ్ వార్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా మహిళా ఉద్యోగులందరూ ఈ పోటీలలో పాల్గొనాలని, ఉద్యోగులకు విధులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, జిల్లా మైనారిటీ అధికారి ప్రేమలత, కలెక్టరేట్ ఆర్డీవో, జిల్లా లోని మహిళ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 6 నుంచి పగిడిద్దరాజు మహా జాతర

- మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్
- మేడారం గద్దెల ప్రాంగణంలో పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు తిరుగు జాతర ఈనెల 6, 7,8,9 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం, యాపలగడ్డ గ్రామంలోని పగిడిద్దరాజు ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మేడారం ట్రస్ట్ బోర్డు ఉత్సవ కమిటీ చైర్మన్, అర్రెం వంశీయులు లచ్చు పటేల్ తెలిపారు. సోమవారం మేడారం గద్దెల ప్రాంగణంలో పగిడిద్దరాజు మహా జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్రెం లచ్చు పటేల్ మాట్లాడుతూ... పగిడిద్దరాజు రెండేండ్ల కోసారి మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ మహా జాతరకు మేడారంలో సమ్మక్కతో వివాహం జరిగిన జాతర అనంతరం యాపల గడ్డ గ్రామంలో నాగవెల్లి జాతర మూడు రోజులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు 6న ఉపవాసం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం గుట్ట నుంచి పగిడిద్దరాజును వనంలోకి తీసుకు రావడం, 2వ రోజు 7న పగిడిద్దరాజు, సమ్మక్క ఊరేగింపు ఉంటుందని అన్నారు. మూడవరోజు 8న యాపల గడ్డలో జరిగే పగిడిద్దరాజు జాతరకు సం దర్శకులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన స్వామి, రమేష్, రాజు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, సోలం నందు, చింత సతీష్, ఈక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



గట్టమ్మ దేవాలయం వద్ద ఉద్రిక్తత

జాకారం ముదిరాజ్‌లు, ములుగు నాయక్‌పోడ్‌ల మధ్య ఘర్షణ

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా జాకారం పరిధి గట్టమ్మ దేవాలయం పూజారులం తామంటే తామేనని జాకారం ముదిరాజులు, ములుగు నాయక్‌పోడ్‌ల మధ్య సోమవారం దేవాలయం ఆవరణలో ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. దీంతో ఉద్రిక్త వాతావ రణం నెలకొంది. 30 సంవత్సరాలుగా దేవాలయం పై పూర్తి హక్కులు తమకే ఉన్నాయంటూ ఇరువవురి మధ్య హైకోర్టులో వివాదం కొనసాగుతోంది. సమస్యను పరిష్కరించక పోవడంతో ఘర్షణలకు తావిస్తున్నాయి. కొద్దిరోజులుగా దేవాలయం వద్ద ములుగు నాయక పోడులు కోర్టు స్టే తో పూజారులుగా కొనసాగుతున్నారు. దీనిపై జాకారం ముదిరాజ్‌లు ఇటీవల దేవాలయంపై పూర్తిగా హక్కులు మాకే ఉన్నాయని పూజారులమని సోమవారం ఘట్టమ దేవాలయం వద్దకు పూజలు చేసేందుకు బయలుదేరి వెళ్లారు. అప్పటికే అక్కడ నాయకపోడ్‌లు ఉండగా వెళ్లగొట్టే ప్రయత్నం చేయగా ఘర్షణ నెలకొంది. దీంతో ములుగు డీఎస్పి రవీందర్, ములుగు సీఐ రంజిత్ కుమార్, పస్రా సీఐ శంకర్, ములుగు ఎస్సై వెంకటేశ్వర్, రామకృష్ణ సిబ్బందితో దేవాలయం వద్దకు వెళ్లి ఇరు వర్గాలను చదరగొట్టి సమస్యలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అయినా వినకపోవడంతో ఇరువర్గాల పెద్ద మనుషులను పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించి చట్టపకారం నడుచుకోవాలని సూచించారు. కానీ సాయంత్రం వరకు ఇరు వర్గాలు ఘటన దేవాలయం వద్దనే భీష్మించుకు కూర్చున్నారు. అక్కడ ఏలాంటి ఘర్షణలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యకు పరిష్కారం చేయాలంటే అధికారులు ఇరు వర్గాల వాదనలు విని కేసుల తీర్పులను పరిశీలించి పరిష్కరిస్తే తప్ప ఘర్షణలను తగ్గే పరిస్థితి లేదని పలువురు పేర్కొంటున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు మొత్తం 35 దరఖాస్తులు రాగా 30 రెవెన్యూ, 5 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 7న మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా, నియోజక వర్గం సమవేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. వివిధ శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేసి నేడు కలెక్టరేట్‌లో అప్పగించలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య, విద్యుత్‌శాఖ డీఈ నాగేశ్వరరావు, షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, ఎలీడఎం రాజ్ కుమార్, డీడబ్ల్యూఓ స్వర్ణ లత లేనిన, డీపీఓ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

'10' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ

నవతెలంగాణ - ములుగు

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి అన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగనున్నాయి. సోమవారం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో 3,092 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్టు చెప్పారు. 200 మంది ఇన్విజిలేటర్‌లు, 21 మంది చీఫ్ సూపర్ వైజర్స్, ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమించామని అన్నారు. పోలీస్ సిబ్బంది పరీక్ష హాల్ లోపలికి అనుమతి లేదని అన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ఉండేలా చూడాలని అన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పనిని , జిల్లా వైద్య అధికారి అలేం అప్పయ్య డిఈ నాగేశ్వర్‌రావు డీపీఓ స్వరూప రాణి , సైన్స్ అధికారి జయదేవ్, శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

ఆర్థిక స్వాతంత్ర్యత మహిళల ఆత్మ విశ్వాసాన్ని పెంచుతోంది

జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్



నవతెలంగాణ - ములుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు కేంద్రంలోని ఎస్టీ వాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు, బాలింతలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్ హాజరై మాట్లాడుతూ మహిళలు, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ... మహిళలపై హింస, లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. వాటి వల్ల మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారాని అన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలు చేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం సాధిస్తే ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభన కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధిలో కీలకం అన్నారు. మహిళలపై పెట్టుబడి-పురోగతిని వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, సఖి కల్పన, మౌనిక, హబ్ స్రవంతి, చైల్డ్ లైన్ నరేష్, రజినీ, అంగన్వాడి టీచర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

మహిళల అన్ని రంగాల్లో రాణించాలి

సీడీపీఓ మల్లీశ్వరి

నవతెలంగాణ- తాడ్వాయి



మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని, స్వయం సమృద్ధి సాధించాలని తాడ్వాయి సీడీపీఓ మల్లీశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని తాడ్వాయి-1 అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మల్లీశ్వరి మాట్లాడుతూ భవిష్యత్తులో అన్ని రంగాల్లో మరింత ముందుకు దూసుకెళ్లి ప్రపంచ స్థాయిలో మహిళలు దేశ ఖ్యాతిని చాటాలన్నారు. మహిళలు ఐక్యమత్యంతో తమ సమస్యలను సాధించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ విజయ, అంగన్‌వాడీ టీచర్లు జమునరాని ఆదిలక్ష్మి, రుక్మిణి, రజిత ప్రెసిడెంట్ కొట్టెం మల్లికాంబ, వీఓ లీడర్ సరిత, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ ఆరోగ్య సంరక్షణలో మహిళలదే ప్రధాన పాత్ర

దుంపలగూడెం-1 అంగన్‌వాడీ టీచర్ చింత దీప

నవతెలంగాణ-గోవిందరావుపేట



కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో మహిళదే ప్రధాన పాత్ర అని దుంపలగూడెం అంగన్‌వాడీ-1 టీచర్ చింత దీప అన్నారు. సోమవారం మండలంలోని లక్నవరం గ్రామపంచాయతీ దుంపలగూడెం అంగన్వాడీ-1 కేంద్రంలో 8న అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా సమానత్వంతో ముందుకు సాగుతున్న మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి సరిత(హెచ్‌ఎఫ్), బి రాజేశ్వరి, ఆశా కార్య కర్తతో పాటు గర్భిణులు, బాలింతలు, సీఏలు, వార్డు సభ్యులు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు లావణ్య-రవికుమార్ దంపతుల కుమారుడు సాత్విక్ కుమార్ పాల్గొన్నాడు. సాత్విక్ మేరీ మీడియాట్రిక్స్ మంథని పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో 3వ స్థానం సాధించినందుకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ అధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. సాత్విక్ ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేసారపు చెంద్రయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు తాండ్ర దినేష్,ఇందారపు సిద్దు, ఇందారపు రవి,ఇందారపు శశి ,శ్రీనివాస్, గణేష్,ఆది, చరణ్, హేమంత్, రోజస్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గోదారిలో మునిగి ఒకరి మతి.లి

నవతెలంగాణ-వాజేడు



ప్రమాదవశాత్తు గోదావరిలో నీటిలో మునిగి యువకుడు మృతి చెందిన ఘటన వాజేడు మండలం ధర్మవరం (అయ్యవారిపేట) గ్రామంలో సోమవారం జరిగింది. పేరూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయ్యవారిపేట గ్రామానికి చెందిన యువకుడు సుంకరి రాజు(19) అయ్యవారిపేట ఇసుక ర్యాంపులో లారీల పైన పట్టాలు కప్పడానికి పనికి వెళ్లాడు. భోజనం అనంతరం స్నేహితులతో స్నానాలకని గోదావరి నదిలోకి దిగగా ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతయ్యాడు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమైంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రమేష్ తెలిపారు.

కాకతీయుల శిల్ప సంపదను భావితరాలకు అందించాలి

ఎస్ఐ మచ్చా సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలని ఆలయ అభివృద్ధికి యువత ముందుకు రావాలని గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి అన్నారు. ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవ గోడపత్రికలను ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులను అభినందించారు. శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున గౌడ్ అర్చకులు గంగాధర్ తో పాటు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన తాసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

మండల నూతన తాసిల్దార్ మహమ్మద్ ఖాజా మొహీనుద్దీన్‌ను ఆయన కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నందరాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి, ఓబీసీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, రైతు విభాగం మండల అధ్యక్షులు రాజిరెడ్డి, పార్టీ సీనియర్ మండల నాయకులు లౌద్య సంతోష్, దొంతి రాంరెడ్డి, కట్కూరి రాజేష్, ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ జిల్లా కమిటీ ముఖ్య సలహాదారులు గుమ్మడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని వినియోగించుకోవాలి

ఏపీఓ గిరి హరీష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉపాధిహామీని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఉపాది ఏపీఓ గిరి హరీష్ సూచించారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధి పెంజెచెరువులో ఫిష్ బ్రీడింగ్ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫిష్ బీడింగ్ పనులు చేయడం వల్ల చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు. మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలి 100 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సుమలత, రాజయ్య, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కోటగుళ్ళకు వంట పాత్రల బహుకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు భూపాలపల్లికి చెందిన సింగరేణి ఉద్యోగి లిప్పర్తి లత, భాస్కర్‌రెడ్డి దంపతులు రూ.40 వేలతో వంట పాత్రలను బహుకరించారు. ఈ సందర్భంగా లత భాస్కర్ రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం అర్చకులు గంగాధర్ వారికితీర్థ ప్రసాదాలను అందజేశారు. వంట పాత్రలు బహుకరించిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

'హద్దులు సరి చేయించాలని వినతి'

నవతెలంగాణ-చిట్యాల

గతంలో దళితులకు ఇచ్చిన భూమికి హద్దులు సరిచేసి 110మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు దళితులు ఫిర్యాదు చశారు. దళిత కాలనీ వాసులు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్ల సమ్మయ్య మాట్లాడుతూ గతంలో కొనుగోలు పథకం కింద చిట్యాల శివారులో సర్వే నెంబర్ 162/2, 166/2లో 5 ఎకరాల ప్రైవేటు భూమిని కొని 110 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన భూమిలో హద్దులు సరి చేయించాలని కోరారు. కానీ ప్రస్తుత భూమి యజమాని కోడేల సమ్మయ్య 10 మందిపై కోర్టులో కేసు వేశాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 5ఎకరాల భూమికి హద్దులు సరి చేయించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు కనకం తిరుపతి, పుల్యాల సురేష్ పాల్గొన్నారు.

ప్రజా పాలన సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ -భూపాలపల్లి డెస్క్

ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మహాముత్తారం మండలంలో ప్రజా పాలన సేవా కేంద్రంను ఆయన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎమ్మార్పీఎస్ (టిఎస్)మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో కమిటీని ప్రకటించారు. అధ్యక్షుగా మంత్రి రాజబాబు, ఉపాధ్యక్షులుగా అడ్డూరి రాజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సంహరించిన జిల్లా, మండల నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమునురి జక్కన్న, కిరణ్, సంపత్, సమ్మయ్య, రామన్న మహేష్, మల్లేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ మాజీ సర్పంచుల చేరిక

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గిద్ద ముత్తారం కాల్వపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు పొలవేణి పోశాలు సునీత అంజిరెడ్డితోపాటు టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి హైదరాబాద్ గాంధీభవన్‌లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పలువురు ఉత్సాహంగా ఉన్నట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ మారే అవకాశం ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

యువతను సన్మార్గంలో నడిపించాలి

భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



యువతను సన్మార్గంలో నడిపించాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు సూచించారు. సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ముద్రించిన డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ డైరీ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ యువతను సన్మార్గంలో నడిపించే కార్యక్రమాలు చేయాలని, ఇందుకు తమ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ.. కుల వివక్ష,లింగ వివక్ష నేరం అని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంగా జీవించాలని అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నట్టు తెలిపారు. సమాజంలో వివక్ష కనుమరుగు కావాలంటే కులాంతర వివాహాలు జరగాలన్నారు. ప్రభుత్వమే ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించి ప్రోత్సహించాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడే అనేక కార్యక్రమాలు కేవీపీఎస్ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్, ఆత్కూరి శ్రీధర్, పోట్టన్న ,మల్లేష్, రాజు తదితరులు ఉన్నారు.

నేడు మల్హర్‌లో మంత్రి దుద్దిళ్ల పర్యటన

ఎంపీపీ మలహాల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలో నేడు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం, భూమిపూజలు నిర్వహించనున్నట్టు ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. మల్లారం పరిధి కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో రూ.3కోట్లతో చేపట్టిన అదనపు గదులు, ఆరోగ్య ఉపకేంద్రం రూ.15 లక్షలు, తాడిచెర్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గది రూ.15 లక్షలు, ఆరోగ్య ఉప కేంద్రము, లైబ్రరీ రూ.25 లక్షలు, రైతులు పొలాల వద్దకు వెళ్ళేందుకు మోటు ఒర్రె మరమ్మతులు రూ.40 లక్షలు,రూ. 65 లక్షలతో పూర్తైన తహసీల్దార్ కార్యాలయం, కాపురం ఆర్అండ్ఆర్ సైట్‌లో రూ.3కోట్లతో విద్యుత్ మరమ్మతులు, తదితర రూ.10కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ప్రకాష్‌రావు, డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, నాయకులు కేశారపు చెంద్రయ్య, బొబ్బిలి రాజుగౌడ్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సేవా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎంపీడీవో జి జవహర్ రెడ్డి, జెడ్పిటిసి తుమ్మల హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేటి నుండి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ప్రజా పాలన సేవా కేంద్రం నిరంతరం అందుబాటులో ఉంటుందని అన్నారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సమయంలో అందుబాటులో లేనివారు అప్పుడు దరఖాస్తులు ఇవ్వనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగలక్ష్మి, ఏలిసాల స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, గోపి దాసు ఏడుకొండలు ఎంపీఓ సాజిదా బేగంతోపాటు అన్ని పంచాయతీల కార్యదర్శి లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అక్రమ వరి సాగుదారులపై చర్యలు తప్పవు

లక్నవరం ఏఈ హర్షద్

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువు కోట కాలువ పారకం సందర్భంగా అక్రమ సాగు చేస్తున్న రైతులపై చర్యలు తప్పవని ఏఈ హర్షద్ అన్నారు. సోమవారం మండలంలోని లక్నవరం రబీ సాగు కోట కాలువను పరిశీలించి సదరు రైతులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా అర్షద్ మాట్లాడుతూ.. 19 /12/ 23న లక్నవరం చెరువు రబీ టైబందీలో భాగంగా కోట కాలువ కింద 1900 ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా తీర్మానించినట్టు తెలిపారు. కోట కాలువ సాగు క్రమంలో అర్హత లేని రైతులు కొంతమంది మోటార్ల ద్వారా అక్రమంగా వరి సాగు చేస్తూ నీటి చౌర్యానికి పాల్పడుతున్నారని అన్నారు. ముందు ముందు నీరంధక లక్నవరం చెరువు కోట కాలువ ఆయకట్టు పంటలు ఎండిపోతే అక్రమ సాగు రైతులే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. అక్రమ సాగు అరికట్టడంలో భాగంగా సదరు రైతుల మోటార్లు పంపు భాగాలను స్టార్టర్లను పైపులను జప్తు చేయడం జరుగుతుం దని అన్నారు. ఇప్పటికైనా అక్రమ సాగు రైతులు అవగాహన పెంచుకొని సక్రమంగా కోట కాలువ ఆయకట్టు రైతాంగానికి నీరు అందేలా సహకరించాలని కోరారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హర్షద్ తోపాటు పలువురు కోట కాలువ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

గుమ్మడిదొడ్డి గ్రామాన్ని సీపీఐ(ఎం) పరిశీలన

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో ఇంటింటా జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం సీపీఐ(ఎం) బృందం గ్రామాన్ని పరిశీలించింది. గ్రామంలో నెలరోజుల నుండ ప్రతి ఇంట ఇద్దరు, ముగ్గురికి జ్వరాలు రావడం, కాళ్ళ చేతులు వాపులు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారని, పది రోజులుగా వాజేడు మండల వైద్య బృందం వైద్య పరీక్షలు చేసినప్పటికీ రోగనిర్ధరణ కాలేదని అన్నారు. వ్యాధి తీవ్రత పూర్తిగా గ్రామాన్ని విస్తరించక ముందే హైదరాబాద్ నుండి ప్రత్యేక వైద్య నిపుణుల బృందం గుమ్మడి దొడ్డి గ్రామాన్ని సందర్శించాలన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి అరికట్టేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక వైద్య నిపుణుల బృందాన్ని రప్పించేందుకు ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి సీతక్క దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, దామోదర్, బచ్చల కృష్ణబాబు, ప్రవీణ్, కుమారి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన విద్యార్థి జిల్లా కన్వీనర్‌గా అజ్మీరా నవీన్ నాయక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

సేవాలాల్ సేన విద్యార్థి విభాగం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా అజ్మీర నవీన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లుగా రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్‌కు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శారదాబాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి బాయ్ చిట్యాల మండల అధ్యక్షురాలు పార్వతి బాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాంసింగ్ నాయక్, జిల్లా కార్యదర్శి రాజు నాయక్ కార్యదర్శి రమేష్ నాయక్, టౌన్ అధ్యక్షులు నాంగవత్ రాజేందర్, చిట్యాల మండల అధ్యక్షుడు లావుడియా రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నుండి మారుమూల గ్రామాల నుండి నిరుపేద రోగుల బంధువులు భోజనానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి సోమవారం ఉచిత భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ కోడూరి నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని భోజనం వడ్డించారు.ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరతి పోషన్న , ఫౌండేషన్ సలహాదారుడు చెన్నై మధు, జనరల్ సెక్రెటరీ పోశాల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, టేకుమట్ల ఇంచార్జ్ జెట్టి రమేష్, జిల్లా కన్వీనర్ బోనాల మధు, పిడుగు ఓదెల్,రెబల్ రాజేందర్,శమని నరేష్, జోడు రాజేందర్,తుమ్మ మహేష్,ఈశ్వర్, శివ,సాయి, తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

అదివాసి జాతీయ జేఏసీ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు

నవతెలంగాణ- తాడ్వాయి

మహబూబాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి లంబాడ సామాజిక వర్గానికి చెందిన పోలిక బలరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం తగదని తుడుందెబ్బ జేఏసీ చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోరిక బలరాం నాయక్ టికెట్ ఇస్తున్నట్టు సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ వార్తలు ఆదివాసి సమాజం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుందన్నారు. లోక్ సభ నియోజకవర్గం 2009లో ఏర్పడిన నాటి నుంచి బలరాం నాయక్ 2009, 2014, 2019లో లోకసభ తరపున పోటీ చేశారని పేర్కొన్నారు. లంబాడ సామాజిక వర్గానికి ఇవ్వకుండా అత్యధిక మెజార్టీ ఉన్న ఆదివాసి అభ్యర్థులకే టిక్కెట్ ఇవ్వాలని తెలిపారు. మహబూబాద్ లోక్ సభ పరిధిలో పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయని, అందులో నాలుగు అసెంబ్లీ సాంగ్ మెట్లలో ఆదివారం జరిగిన ఎమ్మెల్యేలు ఉన్నారని పేర్కొన్నారు. ఆరు లక్షల మంది పైచిలుకు ఆదివాసి జనాభా ఉందని కాంగ్రెస్ పార్టీ నుంచి ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి పార్లమెంట్ లోక్‌సభ సభ్యత్వ, ఎంపీ సీటు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ నాగేశ్వరరావు దొర, రాష్ట్ర కార్యదర్శి మల్లెల బాబు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ డాక్టర్లను నియమించాలి

జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ - ములుగు

ఏటూర్ నాగారం, ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ డాక్టర్లు నియమించాలని జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ గ్రీవెన్స్ సెల్ లో అదనపు కలెక్టర్ మహేందర్ జీకి సోమవారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం ముంజల బిక్షపతిగౌడ్ మాట్లాడుతూ ఏటూర్ నాగారం ప్రభుత్వాసుపత్రిలో ఒక్క ఫిజియోథెరపీ డాక్టర్ లేరని అన్నారు. ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక మహిళ మాత్రమే ఒకరు మాత్రమే ఉన్నారు ఇంకొక్కరిని ప్రభుత్వ ఆసుపత్రిలో నియమించాలని ముంజలు బిక్షపతిగౌడ్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో కీళ్ల ఎముకలతో చాలామంది బాధపడుతున్నారని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలకు అందుబాటులోకి వైద్యరంగం అందుబాటులోకి రావాలంటే ఏజెన్సీ మారుమూల ప్రాంతమైన ఏటూర్‌నాగారం, ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ డాక్టర్లను నియమించాలని కోరారు.



దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలి

నవతెలంగాణ-వెంకటాపురం

ధరణి పోర్టల్‌లో ఏజన్సీలో దరఖాస్తుల పరిశీలన చట్టాలకు లోబడి పరిశీలించాలని. దానికి ప్రత్యేక సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరభద్రప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహమూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు మాట్లాడారు. "ఎల్‌టీఆర్ చట్టం కేవలం పార్లమెంట్ చట్టం మాత్రమే కాదనీ ఇది రాజ్యాంగ అధికరణ అని అన్నారు. ఏజెన్సీలో భూములు గిరిజనేతరులకు ఏ రూపంలోనూ బదలాయింపులకు వీలు లేదన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతం లోని ప్రతి గుంట భూమి గిరిజనుల భూమే అని, వారికి మాత్రమే పట్టాలు చేయాలని కోరారు. మండల కేంద్రంలో వలస గిరిజనేతరులు గ్రామ కంట భూముల్లో గ్రామపంచాయితీ ల అనుమతులు, రెవెన్యూ శాఖ ఎన్‌ఓసిలు లేకుండా బహుళ అంతస్తుల భవంతులు నిర్మిస్తున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని తక్షణమే నిలుపుదల చేసి, వారి పైన ఎల్టిఆర్ కేసులతో పాటుగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్, కార్యకర్తలు సోయం కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

మీజీ సీఎం కేసీఆర్‌కు సమ్మక్క సారలమ్మ ప్రసాదం అందజేత

నవతెలంగాణ -ములుగు

మేడారం సమ్మక్క సారాలమ్మ అమ్మవార్ల ప్రసాదాన్ని మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ప్రగతిభవన్‌లో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సోమవారం అందించారు. ములుగు జిల్లా రాజకీయ స్థితిగతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలిపారు. కష్టంలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్లమెంటు ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

ఎస్పై వెంకటేశ్వర్

నవతెలంగాణ- ములుగు

గట్టమ్మ దేవాలయం వద్ద పూజారులపై దాడి చేసిన ఘటనలో జాకారం గ్రామానికి చెందిన కొంతమందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్టు ములుగు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు. ఘట్టమ దేవాలయంపై పూజ చేసుకునే కోర్టు ఆర్డర్ తమకు ఉన్నాయంటూ అక్కడ పూజారులు నాయకపోడ్‌లపై దేవాలయం వద్ద దాడి చేశారని నాయకపోడు పూజల సంఘం అధ్యక్షులు కొత్త సదయ్య ఫిర్యాదు చేశాడన్నారు. ఈమేరకు జాకారం గ్రామానికి చెందిన ఈర్ల చేరాలు, మాజీ సర్పంచ్ దాసరి రమేష్, రఘుపతి, ఐలయ్య మరి కొంతమందితోపాటు కొంతమంది మహిళలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

దీపాదాసు మున్షిని కలిసిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు

హైదారాబాద్ గాంధీభవన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. సమ్మక్క సారలమ్మ వనదేవతల చిత్రపటాన్ని బహూకరించారు.

డీఏ బకాయిలు విడుదల చేయాలి : ఎస్టీయూ

నవతెలంగాణ - ములుగు

మార్చి రెండవ వారం లో ఎన్నికల నోటిఫికేషన్ దష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న డిఏ లను మంజూరు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ సోమవారం ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులను నిర్వహించుటకు అడ్డంకిగా ఉన్న టెట్ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

బీఎస్పీ ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో నల్ల గొండ చంటి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబానికి బీఎస్పీ ములుగు నియోజక వర్గ నాయకులు నక్క రాజు ఆధ్వర్యంలో 25కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షుడు వీరబో యిన రాజేందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బహుజనులు ఏకమై హక్కులు సాధించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు వీరబో యిన రాజేందర్, ములుగు మండల అధ్యక్షులు చాగంటి రమేష్, జిల్లా నాయకులు వేల్పు గోండ రఘువీర్, లింగస్వామి, మర్రి మధు, రెడ్డి రఘు, తదితరులు పాల్గొన్నారు.

'మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న వారిపై కేసు నమోదు చేయాలి'

నవతెలంగాణ- ములుగు

మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు జన్ను రవి అధికారులను కోరారు. ములుగు జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న మదనపల్లి, దేవగిరిపట్నం ప్రాంతంలో కొందరు మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. అలాంటి వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం చర్య తీసుకోవాలన్నారు.

నవతెలంగాణ

హనుమకొండ

మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

విశ్రాంత ఉపాధ్యాయునికి సీఎం సన్మానం

నవతెలంగాణ-నడికూడ



ప్రముఖ మిమిక్రీ కళాకారుడు పీఆర్‌టీయూ సీనియర్ సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వ్యాఖ్యాత సదాశివకు శ్రీపాదరావు జయంతి రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సన్మానం అందుకున్నారు. ముఖ్యమంత్రితోపాటు ప్రముఖులు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, గుత్త సుఖేందర్ రెడ్డి, చైర్మన్, బండా ప్రకాశ్, డిప్యూటీ చైర్మన్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, శ్రీధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. సదా శివుడు సన్మానం పొందిన సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మందల తిరుపతి రెడ్డి, పలీత శ్రీహరి, నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, విశ్రాంత ఉపాధ్యాయులు, పిఆర్ టియు రాష్ట్ర, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు



నవతెలంగాణ-ధర్మసాగర్

ముప్పారం గ్రామంలోని చారిత్రాత్మకమైన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయంలో ఈ నెల 8న జరిగే మహాశివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ పునఃనిర్మాణం వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి మహాశివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం అందజేశామన్నారు.అదేవిధంగా ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ఏ మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడంతో పాటుగా ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా వారికి బందోబస్తు కల్పించాలని, ఉత్సవాలకువిద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్తును అందించాలని ట్రాన్స్‌కో ఏఈ సుధాకర్ ను కోరినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేకల విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ గడ్డం రాజేందర్, బూర రమేష్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు దారపు రాములు, గుం టిపల్లి సంపత్‌కుమార్, మారబోయిన యాదగిరి, చెల్లోజు నాగభూ షణం, మత్రిపల్లి రాజయ్య, అన్నం సునీల్ కుమార్, కందుకూరి రాజు తధితరులు పాల్గొన్నారు.

ఎస్సై కి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా ఇటీవల నూతనంగా భాధ్యతలు చేపట్టిన జి.వెంకన్నను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లోని ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు బూత్ కన్వీనర్ లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సోమవారం దళితరత్న అవార్డు గ్రహీత, కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, మాదిగల సంక్షేమ సంఘం మండల కన్వీనర్ బొట్ల భాస్కర్, సీనియర్ నాయకులు నరుకు రవీందర్, రాపాక ప్రభాకర్, బర్ల హరీష్, ఒగ్గు దుర్గయ్య, నక్క వెంకటేష్ తదితరులు ఎస్ఐ వెంకన్నను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వలస నాయకులతో నష్టం లేదు

నవతెలంగాణ-నడికూడ

బిఆర్ఎస్ పార్టీలో కొందరు వలస నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారితో పార్టీకి వచ్చే నష్టం ఏమి లేదని బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి అన్నారు. వాళ్ళు నిజమైన నాయకులు కాదని పదవులకోసమో వారి స్వలాభంకోసమో పార్టీలు మారుతున్నారని రాబోయే రోజుల్లో ప్రజలువారి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ భీమారం మన వర్దన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు జన్మదిన సందర్భంగా 55వ డివిజన్ అధ్యక్షులు సంఘాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భీమారం శివాలయంలో ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు సమర్పించినాము తదుపరి భీమారం ఇందిరాగాంధీ బొమ్మ దగ్గర ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నాం తదుపరి జిల్లా ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పెన్నులు ప్రధానోపాధ్యాయులు టీచర్ సమక్షంలో పంపిణీ చేసి ఉన్నాము ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బూర సారంగపాణి గౌడ్ గ్రామ అధ్యక్షులు మార్కరాజు డివిజన్ నాయకులు బూర శ్రీకాంత్ గౌడ్ ఆకుల కుమార్ సంఘాల పరమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు సంఘాల చిట్టిబాబు, అటికం ప్రదీప్ గౌడ్ రాజేందర్ గౌడ్, బూర శరత్‌అరకిల్ల నాగరాజ్, సంఘాల నవీన్ కళాధర్ చింటూ, రాకేష్ అల్లం సన్నీ సంఘాల వంశీ,తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హనుమకొండ ఏలియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పైడిపల్లి బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన సందర్భంగా ఐదు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటికే పరిమితమైన పైడిపల్లి మధ్యగూడెం కు చెందిన బాధితుడు అశోక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ 50 కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో పైడిపల్లి మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం నాయకులు జన్ను అరుణాకర్, ఎర్రోళ్ల ప్రసాద్, భోగిని ఐలయ్య, లింగం సంపత్, రూపేష్, జెసన్, అనిల్, రాము, యుగేందర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరి : మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, ఎంపీటీసీ లు బొట్ల మహేంద్ర, సరోజన,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, సోసైటీ డైరెక్టర్లు గంగాధర్ రావు,వాగ్యా నాయక్, చీదురు కిష్టయ్య వీరితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలం లోని ఏ నుగల్ లో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు జన్మదిన వేడుకలను వర్ధన్నపేట నియోజక వర్గం సీనియర్ మహిళా నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తొర్రి కుమార్ యాదవ్,మాసాని బిక్షపతి,యాకూబ్, దోని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్‌లో మహా అన్నదానం

మండలంలోని అన్నారంషరీఫ్‌లో సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు జన్మదిన వేడుకల్లో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన వంగ రాంబాబు గౌడ్ సుమారు 400 మందికి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావ్, మాజీ సర్పంచ్ బిక్షపతి, నాయకులు రాపోలు రవీందర్, గొడుగు వినయ్, ఈరగాని అఖిల్, మోహన్, మధు జక్కల వెంకన్న, గాడిపెల్లి రాజబాబు, జక్కుల వెంకన్న, గాడిపెల్లి మహేందర్, ముంజంపల్లి రాములు, గాడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ జిల్లా అధ్యక్షునిగా ముఖేష్ కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

సమాచార హక్కు చట్టం ప్రచార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా చిదిరాల ముఖేష్ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం ఆర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఈ. శ్రీనివాస్ ముఖేష్‌కు నియామక ఉత్తర్వులు అందించారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ చాకలి ఐలమ్మ నగర్‌కు చెందిన ముఖేష్‌కుమార్ సమాచార హక్కు చట్టం ప్రచార సమితిలో గత కొంతకాలంగా వివిధ హోదాల్లో పని చేశారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై సామాన్యులకు అవగాహన కల్పిస్తూ, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ముకేశ్ కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, తదితరులు ఉన్నారు.

12వ డివిజన్ అధ్యక్షునిగా చిప్ప సుధాకర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 12వ డివిజన్ బిజెపి అధ్యక్షునిగా చిప్ప సుధాకర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ సుధాకర్ కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ దేశాయిపేటకు చెందిన చిప్ప సుధాకర్ గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పార్టీ అభివద్ధికి చేస్తున్న కషిని దష్టిలో ఉంచుకొని డివిజన్ అధ్యక్షునిగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కాగా తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షునిగా నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, తదితరులకు సుధాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ముస్తాబవుతున్న పర్వతాల శివాలయం

నవతెలంగాణ-పర్వతగిరి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల దర్శనార్థం కోసం మండల కేంద్రం లోని శ్రీ పర్వతాల శివాలయం అన్ని హంగులతో ముస్తాబవుతున్న దష్ట్యా శివ భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని సందర్శించి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ మహా శివరాత్రి సందర్భంగా రాత్రి శివ భజనలు,పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

దామెర పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఐపీఎస్ అధికారి

నవతెలంగాణ-దామెర

సోమవారం నగ్రాలే శుభం ప్రకాష్ ఐపీఎస్. డిస్టిక్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా 12 వారాలపాటు ఎస్‌హెచ్‌ఓ డ్యూటీలు నిర్వర్తించడా నికి పోలీస్ స్టేషన్‌కు రాగా పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు ఎస్సై కొంక అశోక్ కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

